కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 23, అక్టోబర్ 2026 16 పేజీలు



జయించాలి

ఎల్‌నినో ప్రభావాన్ని

ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ముందస్తు కార్యాచరణ చేపట్టాలి..

రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



12 లో

- తాగునీటికి ప్రథమ ప్రాధాన్యత..
- వచ్చే ఎనిమిది నెలల నీటి అవసరాలకు ఇప్పటి నుంచే ప్రణాళిక
- యాసంగిలో వరి సాగును ప్రోత్సహించవద్దు..
- ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను మళ్లించాలి
- ప్రస్తుత ఖరీఫ్ పంటలను కాపాడేందుకు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలి
- కూరగాయల సాగు పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలి
- భగీరథ ద్వారా వచ్చే జూన్ వరకు తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వచ్చే ఎనిమిది నెలల నీటి అవసరాలకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం జగిత్యాల జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, దైవ కృపతో జగిత్యాల జిల్లాలో తక్కువ నష్టాలతో 2026 ఖరీఫ్ సీజన్‌ను పూర్తి చేసుకునే పరిస్థితి ఉందని, ఇతర జిల్లాలతో పోలిస్తే మన జిల్లాలో వర్షపాతం లోటు కూడా తక్కువగా ఉందని మంత్రి పేర్కొన్నారు.



2లో

బతుకమ్మను ఎత్తుకున్న మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు దంపతులు స్వగృహంలో వేడుకలు నిర్వహించిన ఎమ్మెల్యే సంజయ్..
ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సంబరాలు

పూల పండుగ.. పల్లెపల్లెనా సందడి!

పూల సోయగాలు.. ఉయ్యాల పాటలు.. మహిళల ఆటపాటలు



మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

పూల సోయగాలు.. సంప్రదాయ గీతాలు.. మహిళల కోలాహలం.. ఆటపాటల సందడి.. వెరసి మెట్‌పల్లి డివిజన్‌లో బతుకమ్మ పండుగ వైభవంగా సాగింది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలు గురువారం పట్టణంతోపాటు మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాలు, ఆయా గ్రామాల్లో అంబరాన్నంటాయి. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి, గౌరమ్మను కొలుస్తూ మహిళలు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. సంప్రదాయ వస్త్రధారణలో మహిళలు బతుకమ్మల చుట్టూ చేరి పాటలు పాడుతూ, చప్పట్లు కొడుతూ సంబరాలు చేసుకున్నారు. పూల పండుగతో పట్టణాలు, పల్లెల్లో పండుగ శోభ సంతరించుకుంది.

సింగరేణి అధికారులకు కాంగ్రెస్ సర్కారు దసరా కానుక!

భట్టి చొరవతో వేతన సవరణకు ఆమోదం

దసరా హామీని నిలబెట్టుకున్న ప్రభుత్వం

15 రోజుల ఉద్యమానికి పరిష్కారం

585వ బోర్డు సమావేశంలో కీలక నిర్ణయం

గోదావరిఖని, ప్రభాతవార్త: సింగరేణి ఎగ్జిక్యూటివ్ అధికారుల తొమ్మిదేళ్ల నిరీక్షణకు ముగింపు పలుకుతూ వేతన సవరణకు ఆమోదం లభించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి రాజకీయంగా కలిసొచ్చే అంశంగా మారింది. 2017 జనవరి 1 నుంచి అమలు కావాల్సిన వేతన సవరణ ఇన్నాళ్లూ పెండింగ్‌లో ఉండగా.. అధికారుల ఆందోళనల నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క చొరవ తీసుకోవడం, దసరాలోపు శుభవార్త అందిస్తామన్న హామీకి అనుగుణంగా బోర్డు ఆమోదం లభించడం ప్రాధాన్యం సంతరించుకుంది. సింగరేణి బోర్డు 585వ సమావేశంలో తీసుకున్న నిర్ణయంతో అధికారులకు ఊరట లభించగా, సమస్య పరిష్కారంలో తమ ప్రభుత్వం చొరవ చూపిందని కాంగ్రెస్ నేతలు ప్రజల్లోకి తీసుకెళ్లే అవకాశం ఏర్పడింది.

2లో





పూల పండుగ.. పల్లెపల్లెనా సందడి!

మెట్‌పల్లి డివిజన్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

పూల సోయగాలు.. ఉయ్యాల పాటలు.. మహిళల ఆటపాటలు

బతుకమ్మను ఎత్తుకున్న మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు దంపతులు

స్వగృహంలో వేడుకలు నిర్వహించిన ఎమ్మెల్యే సంజయ్..

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సంబరాలు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

పూల సోయగాలు.. సంప్రదాయ గీతాలు.. మహిళల కోలాహలం.. ఆటపాటల సందడి.. వెరసి మెట్‌పల్లి డివిజన్‌లో బతుకమ్మ పండుగ వైభవంగా సాగింది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలు గురువారం పట్టణంతోపాటు మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాలు, ఆయా గ్రామాల్లో అంబరాన్నంటాయి. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి, గౌరమ్మను కొలుస్తూ మహిళలు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. సంప్రదాయ వస్త్రధారణలో మహిళలు బతుకమ్మల చుట్టూ చేరి పాటలు పాడుతూ, చప్పట్లు కొడుతూ సంబరాలు చేసుకున్నారు. పూల పండుగతో పట్టణాలు, పల్లెల్లో పండుగ శోభ సంతరించుకుంది.

తీరొక్క పూలతో బతుకమ్మల పేర్పు

బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మహిళలు ఉదయం నుంచే తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర పూలను సేకరించి అందంగా బతుకమ్మలను పేర్చారు. రంగురంగుల పూలతో తీర్చిదిద్దిన బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కుటుంబ సభ్యులతో కలిసి పూజలు నిర్వహించిన అనంతరం మహిళలు ఒకచోట చేరి సంప్రదాయ బతుకమ్మ పాటలు ఆలపించారు. ఉయ్యాల పాటలు, చప్పట్లతో పరిసరాలు మార్మోగాయి. చిన్నాపెద్దా తేడా లేకుండా మహిళలు వేడుకల్లో పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు.ప్రకృతిలో లభించే పూలనే పూజా పుష్పాలుగా భావించి, గౌరమ్మను కొలిచే ఈ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐకమత్యానికి ప్రతీకగా నిలుస్తోంది. కుటుంబాల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సౌభాగ్యం కలగాలని మహిళలు ప్రార్థనలు చేశారు. తరతరాలుగా వస్తున్న ఆచారాలను కొనసాగిస్తూ బతుకమ్మ సంబరాలను సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు.

బతుకమ్మను ఎత్తుకున్న మాజీ ఎమ్మెల్యే దంపతులు

బీఆర్ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తన సతీమణి సరోజనతో కలిసి స్వగృహంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్‌రావు దంపతులు బతుకమ్మను ఎత్తుకుని సంబరాల్లో పాల్గొన్నారు. కుటుంబ సభ్యులు, మహిళల సమక్షంలో సంప్రదాయబద్ధంగా వేడుకలు జరుపుకొన్నారు. బతుకమ్మ పాటలు, పూల అలంకరణల మధ్య పండుగ సందడి నెలకొంది.

ఎమ్మెల్యే సంజయ్ ఇంట్లో సంబరాలు

కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తన స్వగృహంలో బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. మహిళలు, నాయకులు ఈ వేడుకల్లో పాల్గొని పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే బతుకమ్మ పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వేడుకలు

మెట్‌పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలోనూ బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. మున్సిపల్ ఛైర్మన్ మైలారపు లింబాద్రి, ఆయన సతీమణి లక్ష్మీ బతుకమ్మను ఎత్తుకుని వేడుకల్లో పాల్గొన్నారు. ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు మైలారపు రాంబాబు, ఆయన సతీమణి సంతోషిని సైతం బతుకమ్మను ఎత్తుకుని ఆటపాటల్లో పాలుపంచుకున్నారు. మహిళలతో కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ పండుగ ఉత్సాహాన్ని చాటారు.

వేడుకల్లో పలువురి భాగస్వామ్యం

బతుకమ్మ సంబరాల్లో మెట్‌పల్లి మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ రానావేణి సుజాత సత్యనారాయణ, వైస్ ఛైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర్‌రావు, మహిళలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అందరూ కలిసి వేడుకల్లో భాగస్వాములై పండుగ ఆనందాన్ని పంచుకున్నారు.మెట్‌పల్లి పట్టణంతోపాటు చుట్టుపక్కల మండలాలు, గ్రామాల్లోనూ బతుకమ్మ సంబరాలు సందడిగా సాగాయి. పూల పరిమళాలు, సంప్రదాయ గీతాలు, మహిళల కోలాటాలు పండుగకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆధునిక జీవనశైలిలోనూ సంప్రదాయాలను మరువకుండా బతుకమ్మను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం విశేషం. తెలంగాణ సంస్కృతీ వైభవాన్ని భావితరాలకు అందించడంలో బతుకమ్మ పండుగకు ఉన్న ప్రాధాన్యాన్ని ఈ వేడుకలు మరోసారి చాటిచెప్పాయి.

ఇబ్రహీంపట్నంలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలను ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో గురువారం మహిళలు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా జరుపుకున్నారు. రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మల చుట్టూ మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, బతుకమ్మ పాటలు పాడుతూ కోలాటాలు ఆడారు. తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర పూలతో బతుక మ్మలను అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలంతా ఒకచోట చేరి బతుకమ్మ ఆటలు ఆడుతూ పండుగ సందడిని నింపారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే ఈ వేడుకలు గ్రామంలో పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చాయి.సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలు కుటుంబ సభ్యుల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని గౌరమ్మను ప్రార్థించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో బతుకమ్మ పండుగ కీలక పాత్ర పోషిస్తుందని పలువురు పేర్కొన్నారు.



లక్ష్యం మేరకు బ్యాంకులు రుణాలు ఇవ్వాలి : కలెక్టర్ గరిమ అగ్రవాల్

డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ, డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ సమావేశంలో చైర్ పర్సన్, కలెక్టర్ గరిమ అగ్రవాల్



సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త : జిల్లాలోని అన్ని బ్యాంకులు ప్రభుత్వ లక్ష్యం మేరకు రుణాలు మంజూరు చేయాలని డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ, డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ చైర్ పర్సన్, కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ, డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ సమావేశాన్ని సమీకృత జిల్లా కార్యాల యాల సముదాయంలో ఆడిటోరియంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ జిల్లాల ని బ్యాంకులు తమకు కేటాయించిన అన్ని విభాగాల రుణాల లక్ష్యాలు చేరుకోవాలని సూచించారు. వ్యవసాయ, విద్య, స్వయం ఉపాధి, గృహ తదితర రుణాల పంపిణీ లక్ష్యం 100 శాతం పూర్తి చేయాలని సూచించారు. ఇండ్ల నిర్మాణాలకు రుణం ఇవ్వాలని ఆదేశించారు. ఆర్ సేథీ ఆధ్వర్యంలో ఏ ఏ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారో ఆరా తీశారు. వివిధ శాఖలు, పరిశ్రమలకు ఉపయోగపడే శిక్షణ ఇవ్వాలని సూచించారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి స్వయం ఉపాధి పొందేలా రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలని సూచించారు. మహిళా సంఘాలకు ఇస్తున్న రుణాలపై సమీక్ష చేశారు. మహిళలు తీసుకుంటున్న రుణాలతో స్వయం ఉపాధికి ఉపయోగించుకునేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు. సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలో మహిళా సంఘాలకు ప్రభుత్వ రుణాలపై అవగాహన కల్పించాలని, అర్హులైన వారికి రుణాలు ఇప్పించాలని ఆదేశించారు. ఎల్ నినో నేపథ్యంలో బ్యాంకులు అర్హులైనవారికి రుణాలు మంజూరు చేయాలని సూచించారు.ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన , ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన పై వినియోగదారులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎల్ డీ ఎం రాజీవ్ కుమార్, ఆయా బ్యాంకుల ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సింగరేణి అధికారులకు కాంగ్రెస్ సర్కారు దసరా కానుక!

భట్టి చొరవతో వేతన సవరణకు ఆమోదం

దసరా హామీని నిలబెట్టుకున్న ప్రభుత్వం

15 రోజుల ఉద్యమానికి పరిష్కారం

585వ బోర్డు సమావేశంలో కీలక నిర్ణయం

గోదావరిఖని, ప్రభాతవార్త: సింగరేణి ఎగ్జిక్యూటివ్ అధికారుల తొమ్మిదేళ్ల నిరీక్షణకు ముగింపు పలుకుతూ వేతన సవరణకు ఆమోదం లభించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి రాజకీయంగా కలిసొచ్చే అంశంగా మారింది. 2017 జనవరి 1 నుంచి అమలు కావాల్సిన వేతన సవరణ ఇన్నాళ్లూ పెండింగ్‌లో ఉండగా.. అధికారుల ఆందోళనల నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క చొరవ తీసుకోవడం, దసరాలోపు శుభవార్త అందిస్తామన్న హామీకి అనుగుణంగా బోర్డు ఆమోదం లభించడం ప్రాధాన్యం సంతరించుకుంది. సింగరేణి బోర్డు 585వ సమావేశంలో తీసుకున్న నిర్ణయంతో అధికారులకు ఊరట లభించగా, సమస్య పరిష్కారంలో తమ ప్రభుత్వం చొరవ చూపిందని కాంగ్రెస్ నేతలు ప్రజల్లోకి తీసుకెళ్లే అవకాశం ఏర్పడింది.

ఏళ్ల నిరీక్షణకు తెర....

కోల్ ఇండియా లిమిటెడ్‌లో మూడో వేతన సవరణ కమిటీ సిఫార్సుల మేరకు 2017 జనవరి 1 నుంచి అమలైన వేతన విధానం సింగరేణిలో మాత్రం దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉంది. యాజమాన్య, ప్రభుత్వ స్థాయుల్లో జరిగిన జాప్యంతో అధికారులు ఏళ్ల తరబడి ఎదురుచూడాల్సి వచ్చింది. వేతన సవరణతోపాటు పర్‌ఫార్మెన్స్ రిలేటెడ్ పే (పీఆర్పీ) బకాయిల అంశం కూడా పరిష్కారం కాకపోవడంతో అసంతృప్తి పెరిగింది. ఈ సమస్యను పరిష్కరించడం ద్వారా అధికారులకు ఆర్థిక ప్రయోజనం కల్పించడమే కాకుండా, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న డిమాండ్‌పై నిర్ణయం తీసుకున్న ప్రభుత్వంగా కాంగ్రెస్‌కు గుర్తింపు పొందే అవకాశం ఏర్పడింది.

ఉద్యమంతో ప్రభుత్వంపై ఒత్తిడి....

వేతన సవరణ కోసం సింగరేణి అధికారుల సంఘం ఈ ఏడాది జులైలో ఆందోళన బాట పట్టింది. సుమారు 15 రోజులపాటు రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తూ వేతన సవరణ, పీఆర్పీ బకాయిల చెల్లింపునకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. ఉన్నతస్థాయి ఎగ్జిక్యూటివ్ అధికారులు నిరసనలకు దిగడంతో సమస్య తీవ్రత ప్రభుత్వ స్థాయికి చేరింది. ఈ నేపథ్యంలో భట్టి విక్రమార్క అధికారుల ప్రతినిధులతో చర్చలు జరిపి, పరిష్కారానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు దిశగా చర్యలు చేపట్టారు. ఉద్యమం ద్వారా ఏర్పడిన ఒత్తిడికి ప్రభుత్వం స్పందించడం, చర్చల ద్వారా పరిష్కార మార్గం చూపడం ఈ పరిణామంలో కీలకంగా నిలిచాయి.

దసరా హామీతో రాజకీయ ప్రాధాన్యం....

అధికారులకు దసరాలోపు శుభవార్త అందిస్తామన్న భట్టి విక్రమార్క హామీ ఈ అంశానికి రాజకీయ ప్రాధాన్యాన్ని జోడించింది. పండుగకు ముందే వేతన సవరణకు ఆమోదం లభించడంతో ప్రభుత్వ హామీ అమలైందనే అభిప్రాయం అధికారుల్లో వ్యక్తమవుతోంది. దీర్ఘకాలంగా పరిష్కారం కాని సమస్యపై ప్రభుత్వం చొరవ తీసుకుందని కాంగ్రెస్ వర్గాలు ప్రచారం చేసుకునేందుకు ఇది అవకాశం కల్పించింది. అయితే వేతన సవరణకు ఆమోదం లభించడంలో అధికారుల సంఘం పోరాటం, యాజమాన్య పరిశీలన కూడా కీలక పాత్ర పోషించాయన్న అంశాన్ని విస్మరించలేం. ప్రభుత్వ చొరవతోపాటు ఉద్యమ ఫలితంగానే ఈ నిర్ణయం సాధ్యమైందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

అమలుపైనే అసలు పరీక్ష....

సింగరేణి బోర్డు 585వ సమావేశంలో వేతన సవరణ ప్రతిపాదనకు ఆమోదం లభించడంతో అమలుకు మార్గం సుగమమైంది. అక్టోబరు నుంచి కొత్త వేతనాలు అమలు చేయనున్నట్లు అందిన సమాచారం అధికారుల్లో ఆశలు పెంచింది. అయితే సవరించిన వేతన శ్రేణులు, బకాయిల లెక్కింపు, చెల్లింపుల విధానం వంటి అంశాలపై అధికారిక ఉత్తర్వులు కీలకం కానున్నాయి. నిర్ణయం తీసుకోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వానికి రాజకీయంగా ప్రయోజనం చేకూరే పరిస్థితి ఉన్నప్పటికీ, ఆ ప్రయోజనం మరింత బలపడాలంటే హామీ ఇచ్చిన మేరకు వేతనాల అమలు, బకాయిల చెల్లింపులు సకాలంలో జరగాల్సి ఉంటుంది. అధికారుల దీర్ఘకాల డిమాండ్ పూర్తిస్థాయిలో నెరవేరినప్పుడే ఈ నిర్ణయం ప్రభుత్వానికి నిజమైన విజయంగా నిలవనుంది.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి 3 రోజుల జైలు శిక్ష

రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి. రాజేశ్వరరావు.. ముగ్గురికి రూ.35,000 జరిమానా



పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన నలుగురిని గోదావరిఖని ప్రిన్సిపల్ జ్యుడీషియల్ కోర్టు మేజిస్ట్రేట్ వెంకట సచిన్ రెడ్డి ముందు హాజరుపరచగా, ఒకరికి 3 రోజుల జైలు శిక్ష, ముగ్గురికి మొత్తం రూ.35,000 జరిమానా విధించినట్లు రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి. రాజేశ్వరరావు తెలిపారు. ముగ్గురిలో ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున, డ్రైవింగ్ లైసెన్స్ లేని మరో వ్యక్తికి రూ.15,000 జరిమానా విధించినట్లు పేర్కొన్నారు. జైలు శిక్ష పడిన వ్యక్తిని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన పత్రాలను తప్పనిసరిగా కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. రాంగ్ రూట్‌లో ప్రయాణించకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, అతివేగం గా వాహనాలు నడపరాదని తెలిపా రు. నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని బి. రాజేశ్వరరావు సూచించారు.

దసరా పండుగ వేళ విషాదం.. వివాహిత ఆత్మహత్య

మూడేళ్లుగా మానసిక సమస్యలతో బాధ.. గతంలోనూ ఆత్మహత్యాయత్నం



గొల్లపల్లి, ప్రభాతవార్త: దసరా పండుగను కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపుకున్న ఆ కుటుంబంలో అంతలోనే విషాదం నెలకొంది. మానసిక సమస్యలతో బాధపడుతున్న ఓ వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గొల్లపల్లి మండలం వేణుగుమట్ల గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసుల వివరాల ప్రకారం.. వేణుగుమట్ల గ్రామానికి చెందిన సబ్బనవేణి లింగయ్య కుమార్తె గాయత్రి (28) (మానస)ను అదే గ్రామానికి చెందిన కేతనవేణి తిరుపతికి ఇచ్చి వివాహం చేశారు. తిరుపతి తన భార్య, కుమార్తెతో కలిసి హైదరాబాద్‌లో నివసిస్తున్నాడు. వారి కుటుంబ జీవితం సంతోషంగా సాగుతున్న క్రమంలో గాయత్రి అనారోగ్యానికి గురైంది. గత మూడేళ్లుగా మానసిక సమస్యలతో బాధపడుతున్న ఆమెకు మెరుగైన వైద్యం అందించేందుకు కుటుంబ సభ్యులు హైదరాబాద్, ముంబైలోని పలు ఆసుపత్రుల్లో చికిత్స చేయించినప్పటికీ ఆరోగ్యం కుదుటపడలేదు. ఈ క్రమంలో గతంలోనూ ఆమె ఒకసారి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందిదసరా పండుగను జరుపుకునేందుకు తిరుపతి, గాయత్రి తమ కుమార్తెతో కలిసి స్వగ్రామానికి వచ్చారు. పండుగను సంతోషంగా జరుపుకున్న అనంతరం బుధవారం తిరుపతి తన భార్యను ఆమె తల్లిగారి ఇంటి వద్ద ఉంచి ఉద్యోగ నిమిత్తం హైదరాబాద్‌కు వెళ్లాడు. గురువారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో గాయత్రి చీరతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. దీంతో పండుగ వేళ ఆ కుటుంబంలో విషాదం అలుముకుంది.మృతురాలి తండ్రి లింగయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గొల్లపల్లి ఎస్సై ఎం. కృష్ణసాగర్ రెడ్డి తెలిపారు.

రోడ్డు దాటుతున్న వ్యక్తిని ఢీకొట్టిన కారు.. అక్కడికక్కడే మృతి!

పరారవుతుండగా వెంబడించి పట్టుకున్న యువకులు!



జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల జిల్లా కేంద్రంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.నిజామాబాద్ వైపు నుంచి వస్తున్న కారు రోడ్డు దాటుతున్న ఒక వ్యక్తిని తీవ్ర వేగంతో ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో ఆ వ్యక్తి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సాయంత్రం 7 గంటల సమయంలో స్థానిక రిలయన్స్ పెట్రోల్ పంప్ సమీపంలో ఈ దుర్ఘటన జరిగింది. పోచమ్మవాడ ప్రాంతానికి చెందిన వ్యక్తులు ప్రయాణిస్తున్న కారు నిజామాబాద్ నుంచి వస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.ప్రమాదం జరిగిన వెంటనే కారును ఆపకుండా డ్రైవర్ అక్కడి నుంచి వేగంగా పరారయ్యాడు. అయితే,ఈ ఘటనను గమనించిన ఇస్లాంపుర,అమీనాబాద్ ప్రాంతాలకు చెందిన యువకులు వెంటనే అప్రమత్తమై కారును వెంబడించి మంచినీళ్ల బావి సమీపంలో అడ్డుకున్నారు.ఆ సమయంలో కారులో ముగ్గురు వ్యక్తులు ఉన్నారని,వారు మద్యం మత్తులో ఉన్నట్లుగా కనిపించారని ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని,కారులో ప్రయాణిస్తున్న వారిని అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం మృతుడి వివరాలు, ప్రమాదానికి సంబంధించిన పూర్తి కారణాలపై పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. విచారణ ముగిసిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడించనున్నారు.

హుజురాబాద్ దళిత బంధు లబ్ధిదారులకు ఊరట
రెండో విడత నిధులు మంజూరు : ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



హుజురాబాద్ నియోజకవర్గంలో దళిత బంధు రెండో విడత నిధుల కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు ప్రభుత్వం ఎట్టకేలకు పెండింగ్ నిధులను మంజూరు చేసినట్లు స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. తన నిరంతర పోరాటం వల్లే ఈ నిధుల విడుదలకు మార్గం సుగమమైందని ఆయన పేర్కొన్నారు. రెండో విడత కింద ఇంకా నిధులు మంజూరు కాని వారు వెంటనే తమ మండల తహశీల్దార్ (ఎంఆర్ఓ), హుజురాబాద్ ఆర్డీఓను సంప్రదించి పెండింగ్ సమస్యలను పరిష్కరించుకోవచ్చని, ఏవైనా ఇబ్బందులు ఉంటే నేరుగా తన క్యాంపు కార్యాలయానికి రావచ్చని ఆయన భరోసా ఇచ్చారు. దళిత వర్గాల ఆర్థిక సాధికారత కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రూపకల్పన చేసిన ఈ పథకం కింద, ఎంపికైన ఒక్కో కుటుంబానికి ఎలాంటి బ్యాంకు గ్యారెంటీ లేకుండా రూ. 10 లక్షల చొప్పున 100 శాతం సబ్సిడీతో ఆర్థిక సాయం అందుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఈ దళిత బంధు పథకం పైలట్ ప్రాజెక్టుగా ఆగస్టు 2021లో మొదటిసారిగా హుజురాబాద్ నియోజకవర్గంలోని శాలపల్లిలోనే ప్రారంభం కావడం గమనార్హం.

నేరాలు-దారుణాలు

సిర్సపల్లి సమీపంలో రోడ్డు ప్రమాదం



హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త: హుజూరాబాద్ మండలంలోని సిర్సపల్లి గ్రామ సమీపంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఎదురుగా వస్తున్న ట్రాక్టర్‌ను తప్పించబోయిన క్రమంలో ఒక ఆటో అదుపుతప్పి ఢీకొని బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్‌తో పాటు అందులో ప్రయాణిస్తున్న ఓ మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను వెంకట్రావుపల్లికి చెందిన చొప్పదండి అరుణ (43), ఆటో డ్రైవర్ దేవేందర్ (27)గా గుర్తిం చారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికుల సహాయంతో గాయపడిన వారిని మెరుగైన చికిత్స నిమిత్తం హుజూరాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.



మిత్రుడి కుటుంబానికి రూ.3 లక్షల ఆర్థిక చేయూత

అండగా నిలిచిన 2012 బ్యాచ్ సహచరులు

గోదావరిఖని ,ప్రభాత వార్త: అనారోగ్యంతో అకాల మరణం చెందిన చిరకాల మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచి స్నేహబంధాన్ని చాటుకున్నారు సింగరేణి సహచరులు. మిత్రుడి పిల్లల భవిష్యత్తుకు భరోసా కల్పించాలనే ఉద్దేశంతో రూ.3 లక్షలు సేకరించి వారి పేరిట పోస్టాఫీసులో జమ చేశారు.గోదావరిఖని పవర్‌హౌస్ కాలనీకి చెందిన గాజుల పవన్‌కుమార్ సింగరేణి శ్రీరాంపూర్ డివిజన్ పరిధిలోని ఎస్ఆర్‌పీ3 ఓసీపీలో టెక్నీషియన్‌గా పనిచేస్తున్నారు. ఇటీవల అనారోగ్యంతో ఆయన అకాల మరణం చెందారు. ఈ విషయం తెలుసుకున్న 2012 బ్యాచ్‌కు చెందిన ఫిట్టర్లు, సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న టెక్నీషియన్లు తమ వంతుగా ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించుకున్నారు.ఈ క్రమంలో రూ.3 లక్షలు సేకరించి మృతుడి పిల్లల పేరిట పోస్టాఫీసులో జమ చేశారు. ఇందుకు సంబంధించిన ధ్రువపత్రాలను గురువారం పవన్‌కుమార్ దశదినకర్మ సందర్భంగా కుటుంబ సభ్యులకు అందజేశారు. కష్టకాలంలో మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచిన సహచరుల చర్య పలువురిని కదిలించింది.

చెట్టును ఢీకొట్టిన స్విఫ్ట్ డిజైర్ కారు,ముగ్గురికి గాయాలు



జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: కథలాపూర్ మండలానికి చెందిన ముగ్గురు యువకులు గురువారం మధ్యాహ్న సమయంలో జగిత్యాల మండలం రూరల్ పొలాస స్టేజ్ దాటిన తర్వాత ఉన్న రైస్ మిల్లు మూలమలుపు వద్ద ప్రమాదానికి గురయ్యారు. మంచిర్యాలలోని ఆర్మీ ఫ్రెండ్ వద్దకు వెళ్లి స్విఫ్ట్ డిజైర్ కారు ఏపీ 24 ఏజే 0823 లో తిరిగి వస్తుం డగా, వాహనం మూలమలుపు వద్ద అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న చెట్టును బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో కారులో ఉన్న ముగ్గురికి గాయాల య్యాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

పర్యావరణ పరిరక్షణకు ప్రెస్ క్లబ్ పిలుపు

ఎస్సై జన్మదిన సందర్భంగా మొక్క అందజేత

భీమారం/మేడిపల్లి, ప్రభాతవార్త:

ఉమ్మడి మేడిపల్లి ఎస్సై మాడా శ్రీధర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఉమ్మడి మేడిపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు వినూత్నంగా శుభాకాంక్షలు తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ ఎస్సై శ్రీధర్ రెడ్డికి మొక్కను అందజేశారు. అనంతరం మేడిపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీధర్ రెడ్డి ప్రెస్ క్లబ్ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రకృతిపై అవగాహన పెంచుకొని మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా ప్రతి ప్రాంతంలో పచ్చదనాన్ని పెంపొందించాలని సూచించారు. ప్రకృతిని కాపాడుకుంటేనే మనకు అవసరమైన సహజ వనరులు సమృద్ధిగా లభిస్తాయని, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతన్నారు.జన్మదిన వేడుకలను మొక్క నాటడం ద్వారా



పర్యావరణ హితంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మేడిపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎడులాపురం దయాకర్, ఉపాధ్యక్షులు అంజయ్య, నీలగిరి ప్రవీణ్ రావు, సభ్యులు గంగ నరసయ్య, చిరంజీవి ప్రకాష్, ఎండీ రహీం, అనిల్, లక్ష్మీ స్థపతి, వజ్రలింగం, ట్రాఫిక్ ప్రేమ్‌కుమార్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలి

: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్..

కథలాపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

కథలాపూర్, ప్రభాతవార్త :

జిల్లాలోని పోలీస్ స్టేషన్ల పనితీరు, నేరాల దర్యాప్తు పురోగతి, ప్రజలకు అందిస్తున్న సేవలను పరిశీలించే క్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ గురువారం కథలపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, స్టేషన్ రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు వివరాలు, బీట్ వ్యవస్థ అమలు, రౌడీషీటర్లు మరియు నేరస్తులపై నిఘా అంశాలను సమీక్షి ంచారు. స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, ప్రజలకు అందిస్తున్న సేవలపై ఎస్పీ ప్రత్యేకంగా ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలన్నారు. ప్రజలకు భద్రతాభావం కల్పించడంలో విజిబుల్ పోలీసింగ్ కీలక పాత్ర పోషిస్తుందని, సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాల పూర్తి సమాచారం సిబ్బంది అందరి దగ్గర ఉండాలని, గ్రామాల్లో ఎలాంటి సంఘటనలు జరిగినా పై అధికారులకు తక్షణమే తెలియజేయాలన్నారు. రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత



ముమ్మరం చేసి చోరీలు, గంజాయి అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన నిఘా కొనసాగించాలని సూచించారు. ముఖ్యంగా యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు గ్రామాలు, విద్యాసంస్థలు, వ్యాపార సంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఆన్‌లైన్ మోసాలు, ఓటీపీ, కేవైసీ, ఫేక్ ఇన్వెస్ట్‌మెంట్ యాప్‌లు, డిజిటల్ అరెస్ట్ వంటి మోసాలపై ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు.రోడ్డు భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగంపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని, ప్రమాదకర డ్రైవింగ్, మైనర్ల వాహనాల వినియోగం, మోడిఫైడ్ సైలెన్సర్ల పై చట్టపరమైన చర్యలు కొనసాగించాలని తెలిపారు. ఎస్పీ వెంట ఎస్.ఐ రవి కిరణ్, సిబ్బంది ఉన్నారు.

ప్రజల డిమాండ్ మేరకు పార్టీ ఏర్పాటు చేయాలనుకుంటున్నా

మాజీ మావోయిస్టులకు ఏ పార్టీతో సంబంధం లేదు

కోరుట్లలో మావోయిస్ట్ పార్టీ మాజీ అగ్రనేత దేవ్ జీ

కోరుట్ల, ప్రభాతవార్త :

ప్రజా సమస్యలపై తమ పోరాటం ఉంటుందని, ప్రజల డిమాండ్ మేరకు పార్టీ ఏర్పాటు చేయాలనుకుంటున్నమని మావోయిస్ట్ పార్టీ మాజీ అగ్రనేత తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్ జీ అన్నారు. మంగళవారం స్వగ్రామమైన కోరుట్లకు వచ్చిన దేవ్ జీ విలేకరులతో మాట్లాడారు. దేశంలో బీజేపీ సర్కార్ సర్ఖి పేరు తో ప్రజలను విడదీస్తుందన్నారు. అగ్రవర్ణాలకు కొమ్ముకాస్తూ పార్టీకి వ్యతిరేకంగా ఓట్లు వేసే కులాల జాబితాను రూపొందించి పకడ్బందీ గా ఓట్ చోరీ కి పాల్పడు తున్నారని ఆరోపించారు. మాజీ మావోయిస్టులకు



ఏ పార్టీతో సంబంధం లేదని, మాజీ మావోయిస్టులు చీలి పోకుండా ప్రజా సమస్యలే ఎజెండాగా ఓ కమిటీగా ఏర్పడేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రజల డిమాండ్ మేరకు పార్టీ ఏర్పాటుకు అవకాశాలు ఉండవచ్చని స్పష్టం చేశారు. రాష్ట్రంలో పంటల సాగుకు నీరు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తామని వివరించారు.

రోస్టర్ లో న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తాం

మాజీ మంత్రి సుద్దాల దేవయ్య

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

రోస్టర్ పాయింట్ల విధానములో మాలలకు న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి సుద్దాల దేవయ్య అన్నారు. బుధవారం రాత్రి కోరుట్ల పట్టణంలో మాలల కోఆర్డినేషన్ ఆధ్వర్యంలో రోస్టర్ సవరణ సాధన కమిటీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి సుద్దాల దేవయ్య హాజరై మాట్లాడుతూ రోస్టర్ పాయింట్ల విధానం వల్ల అన్నింటిలో మాలలకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రోస్టర్ పాయింట్ల విధానాన్ని తెచ్చిన తర్వాత వచ్చిన ఉద్యోగాలలో దాదాపు మాలలకు ఒక్కటి కూడా రాలేదని తెలిపారు. మాలలకు న్యాయం జరిగేలా రోస్టర్ పాయింట్లు ను సవరించాలని ఆయన డిమాండ్ చేశారు. వచ్చే నెలలో కోరుట్ల పట్టణంలో మెట్పల్లి పాత తాలూకా స్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మగ్గిడి వెంకట



నరసయ్య, ఉయ్యాల నరసయ్య, బలిజ రాజారెడ్డి, కాయితి నాగరాజు, సురేష్, సుద్దాల గౌతం, హనుమాండ్లు, బడే లక్ష్మణ్, ఉయ్యాల శోభన్, పంగ రాజేష్, భూపెల్లి నగేష్, సోమిడి మహేందర్, బొల్లం ప్రకాష్, తేలు నరేష్, సిరికొండ రాములు, శాతనాల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల వార్త

ఘనంగా పండుగ సాయన్న ముదిరాజ్ 174వ జయంతి వేడుకలు



కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల పట్టణంలోని కార్గిల్ చౌరస్తాలో తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న పండుగ సాయన్న ముదిరాజ్ 174వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు, సభ్యులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అన్యాయంపై తిరగబడి, నిరుపేదల పక్షాన నిలబడ్డ బహుజన పోరాట యోధుడు పండుగ సాయన్న అని కొనియాడారు. పాలకుల దోపిడీని ఎదిరించి, పేద ప్రజల ఆకలి తీర్చడం కోసం, బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవం కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన సాయన్న పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువ అధ్యక్షులు ముదిరాజ్ మహాసభజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఉరుమడ్ల చరణ్, ముదిరాజ్ సంఘ నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు

లింగంపేట్‌లో కేసీఆర్ బతుకమ్మతో వినూత్న ప్రదర్శన



ప్రత్యేక ఆకర్షణగా ఉప సర్పంచ్ లోక సుమలత

భీమారం, ప్రభాతవార్త

:భీమారం మండలంలోని లింగంపేట్ గ్రామంలో బతుకమ్మ పండుగను పురస్కరించుకొని ఉప సర్పంచ్ లోక సుమలత రవీందర్ రెడ్డి గ్రామ ప్రజలతో కలిసి వినూత్న ప్రదర్శన చేపట్టారు. తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై తనకున్న అభిమానాన్ని చాటుకుంటూ కేసీఆర్ బతుకమ్మను రూపొందించి ప్రదర్శించడం స్థానికంగా ప్రత్యేక ఆసక్తిని రేకెత్తించింది. తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగలో కేసీఆర్ బతుకమ్మ ప్రదర్శనతో తన అభిమానాన్ని చాటుకోవడం ఈ వేడుకకు ప్రత్యేకతను తీసుకొచ్చింది. సంప్రదాయ బతుకమ్మ సంబరాలకు వినూత్న ఆలోచనను జోడిస్తూ గ్రామ ప్రజలతో కలిసి నిర్వహించిన ఈ కార్యక్రమం అందరి దృష్టిని ఆకర్షించింది.

కొండాపూర్‌లో ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు

బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన వీరుడు పండుగ సాయన్న

మేడిపల్లి, ప్రభాతవార్త:మేడిపల్లి మండలంలోని కొండాపూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పండుగ సాయన్న జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాబిన్‌హుడ్‌గా పేరొందిన పండుగ సాయన్న 18వ శతాబ్దంలో ముదిరాజ్‌లతో పాటు బడుగు, బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడిన వీరుడని పేర్కొన్నారు. భూమి, భుక్తి కోసం పెత్తందారీ వ్యవస్థను ఎదిరించి, పేద ప్రజలకు అండగా నిలిచిన ఆయన పోరాట స్ఫూర్తి చిరస్మరణీయమన్నారు. పండుగ సాయన్న తమ జాతి గర్వించదగిన నాయకుడని, ఆయన ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు, కుల పెద్దలు, సంఘ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఇసుక మట్టి అక్రమ రవాణను అరికట్టాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డికి లేఖ



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల జిల్లా కేంద్రంగా సాగుతున్న ఇసుక, మట్టి అక్రమ రవాణాను తక్షణమే అరికట్టాలని బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.జిల్లాలో సాండ్ బజార్ ప్రారంభించి సంవత్సరం గడిచినా, అధికారికంగా విక్రయించే ఇసుక ధర టన్నుకు 1450 రూపాయల తో పాటు రవాణా ఖర్చులతో కలిపి ట్రాక్టర్ లోడ్‌కు దాదాపు 6000 వరకు చేరుకుంటోందని ఆయన పేర్కొన్నారు.ఈ అధిక ధరల వల్ల వినియోగదారులు సాండ్ బజార్‌ను ఆశ్రయించకుండా,గోదావరి నది నుండి అక్రమ రవాణా ద్వారా 4000 రూపాయలకే లభిస్తున్న ఇసుక వైపే మొగ్గు చూపుతున్నారని తెలిపారు. ఫలితంగా ఏడాది కాలంలో సాండ్ బజార్ ద్వారా కేవలం 5,000 మెట్రిక్ టన్నుల ఇసుక మాత్రమే విక్రయాలు జరగడం గమనార్హమన్నారు. స్థానికంగా ఇసుక అందుబాటును పెంచి అక్రమ రవాణాను నిరోధించేందుకు సాండ్ బజార్‌లోని ఇసుక ధరను టన్నుకు 1300 నుండి 1000 రూపాయలకి తగ్గించాలని కోరారు.అలాగే జగిత్యాల పరిసర ప్రాంతాల్లో మట్టి తవ్వకం పేరిట జరుగుతున్న పర్యావరణ వినాశ నంపై జీవన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. జగిత్యాలకు 10 కిలోమీటర్ల పరిధిలోనే ఎస్ఆర్ఎస్పి వరద కాలువ మట్టి అందుబా టులో ఉన్నప్పటికీ, దానిని విస్మరించి నర్సింగాపూర్, మోతె, తిమ్మా పూర్, జాబి తాపూర్, హన్మాజీపేట్, పోరండ్ల, తాటిపల్లి, మోరపల్లి గ్రామాల్లోని గుట్టలను ధ్వంసం చేస్తున్నారని ఆరోపించా రు. టెండర్లు, తాత్కాలిక పర్మిట్ల నెపంతో వాల్టా చట్టాన్ని ఉల్లంఘిస్తూ వేలాది వృక్షాలను తొలగించి పచ్చదనాన్ని కనుమరుగు చేస్తున్నారని మైనింగ్, రెవెన్యూ అధికారుల తీరుపై మండిపడ్డారు.గుట్టలను ధ్వంసం చేయకుండా ఎస్ఆర్ఎస్పి వరద కాలువ మట్టి వినియోగానికి అధికారిక అనుమతులు ఇస్తే మైనింగ్ రూపంలో ప్రభుత్వానికి ఆదాయం రావడమే కాకుండా,వందలాది ఎకరాల భూమి ప్రజా అవసరాలకు అందుబాటులోకి వస్తుందని ఆయన సూచించారు.

ఎలక్ట్రిక్ వాహనాలపై ఆసక్తి

ఇష్టంతో వాహనాల కొనుగోలు

రోజురోజుకు పెరుగుతున్న వాహనాల కొనుగోలు

ధరలకు వెనకాడని వాహనదారులు

దీపావళి నాటికి మరింత పెరగనున్న వాహనాల కొనుగోలు



జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త: పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు విపరీతంగా పెరుగుతుంది. ఇక ముందు కూడా ధరలు పెరిగే అవకాశం లేకపోలేదు. పెట్రోల్, డీజిల్ తో వాహనాలను నడపటం, నిర్వహించటం వాహనదారులకు భారంగా పరిణమించింది. మైలేజీ తక్కువ దూరం రావడం పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడంతో వాటితో వాహనాలను నడపకుండా పక్కన పెట్టాల్సిన పరిస్థితి నెలకొంది. వాహనాలు ఉండి కూడా ప్రయోజనం లేకుండా పోతుంది. ఈ క్రమంలో ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించారు. ఎలక్ట్రిక్ వాహనాలను కొనుగోలు చేసుకునేందుకు ఎక్కువ శాతం మంది ఆసక్తి చూపుతున్నారు. దీంతో ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలు సంఖ్య ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పెరుగుతుంది. దసరా పర్వదినం సందర్భంగా ఎంతోమంది ఎలక్ట్రిక్ వాహనాలను కొనుగోలు చేసుకుని పూజలు చేయించారు. దీపావళి నాటికి ఈ వాహనాల కొనుగోలు సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు భారం కావడంతో చార్జింగ్తో ఎక్కువ దూరం ప్రయాణం చేయవచ్చని వాహనదారులు ఎలక్ట్రిక్ వాహనాలకు కొనుగోలు పట్ల మొగ్గు చూపుతున్నారు. కారుకు 500 రూపాయలు ఖర్చు చేసి ఒక్కసారి ఛార్జింగ్ పెడితే నాలుగు నుంచి ఐదువేల పెట్రోల్ ఖర్చు తగ్గుతుందని వాహనదారులు పేర్కొంటున్నారు. అంతేకాకుండా 500 కిలోమీటర్ల దూరం ప్రయాణించవచ్చని అంటున్నారు. ఈ వాహనాలు శబ్దం లేకుండా సైలెంట్ గా రహదారులపై నడుపుతున్నారు. స్మూత్ గా నడుపుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ దూరాన్ని ప్రయాణిస్తూ వాహనదారులు ఎంజాయ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఈ వాహనాల కొనుగోలు సంఖ్య పెరుగుతుంది. దసరా పర్వదినం సందర్భంగా ఎలక్ట్రిక్ వాహనాలను కొనుగోలు చేసుకున్న వాహనదారులు రహదారులపై ప్రయాణిస్తుండగా మరి కొంతమంది దీపావళి నాటికి కొనుగోలు చేసుకునే విధంగా ప్లాన్ చేస్తున్నారు. ఆయా కంపెనీలు ఆఫర్లు ఇస్తుండడంతో కొనుగోలుపై దృష్టి సారించారు. అంతేకాకుండా వాహనాల కొనుగోలుకు రాయితీలు ఇవ్వడంతో పాటు ఫైనాన్స్ సదుపాయాలు కూడా కల్పిస్తున్నారు. దీంతో కొనుగోళ్ల సంఖ్య పెరుగుతుంది. ఎలక్ట్రిక్ వాహనాల ధరలు ఎక్కువగా ఉన్నప్పటికీ వాహనదారులు మాత్రం వెనక్కి తగ్గడం లేదు. పెట్రోల్ తో నడిపే ద్విచక్ర వాహనాల ధరలు ఎలక్ట్రిక్ వాహనాల ధరలను పరిశీలిస్తే ఎలక్ట్రిక్ వాహనాల ధరలు 20వేల రూపాయల నుంచి 40 వేల రూపాయల వరకు అధికంగా ఉంటుంది. అయినప్పటికీ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల కొనుగోలుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. అదేవిధంగా డీజిల్ తో నడిపే కారు ధరలను ఎలక్ట్రిక్ కార్ల ధరలను పరిశీలిస్తే ఎలక్ట్రిక్ కారు ధర సుమారు 70 వేల రూపాయలు ఎక్కువగా ఉంటుంది. అయినప్పటికీ వాహనదారులు కొనుగోలు విషయంలో వెనక్కి తగ్గటం లేదు. జనాభాకు అనుగుణంగా వాహనాల కొనుగోలు సంఖ్య ఉంది. ఎలక్ట్రిక్ వాహనాల ధరలు పెరిగినప్పటికీ వాహనదారులు మాత్రం సౌకర్యాన్ని చూసుకుంటున్నారు. ఖర్చును తగ్గించుకునేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలు రోజురోజుకు పెరుగుతుంది. ఇది ఇలా ఉండగా ఈసారి నిత్యవసర వస్తువుల ధరల మంట దసరా పండుగపై తీవ్ర ప్రభావాన్ని చూపింది. ఒకవైపు కూరగాయలు మరోవైపు నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడంతో సామాన్య ప్రజానీకం నామమాత్రంగానే దసరా పండుగను జరుపుకున్నారు. కందిపప్పు కిలో 160 రూపాయలు ధర పలికింది. పంచదార కిలో 60 రూపాయలు, చింతపండు కిలో 150 రూపాయలు, పామాయిల్ కిలో 146 రూపాయలు, సన్ఫ్లవర్ ఆయిల్ కిలో 170 రూపాయలు పల్లీ నూనె కిలో 180 రూపాయలు ధర పలికింది. దీంతో సామాన్య ప్రజలపై తీవ్ర భారం పడింది. ఆదాయం తక్కువగా ఉండటం ధరలు పెరగడంతో పండుగ పూట పిండి వంటలు కూడా చేసుకోలేని పరిస్థితి ఏర్పడింది. కాగా సన్న బియ్యం క్వింటా ధర ఎనిమిది వేల రూపాయలకు చేరింది. తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ధాన్యం ఉత్పత్తి తగ్గడంతో సన్నబియ్యం ధరలు ఆకాశానికి చేరాయి. యాసంగి సీజన్ నాటికి ఈ సన్న బియ్యం ధరలు మరింత పెరిగే అవకాశం లేకపోలేదు. ముఖ్యంగా సామాన్య ప్రజల జీవనం ఆగమ్యగోచరంగా తయారైంది. భవిష్యత్తును తలచుకొని ఆందోళన చెందుతున్నారు. ధరలను నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు.

కరీంనగర్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షునిగా వేణు



మల్యాల ,ప్రభాతవార్త: మల్యాల మండ లం తాటిపల్లి గ్రామానికి చెందిన సీని యర్ బిజెపి నాయకులు బింగి వేణు కరీంనగర్ జిల్లా బిజెపి ఉపా ధ్యక్షు లుగా నియమితులయ్యారు, ఈ మేరకు గురువారం కరీంనగర్ జిల్లా బిజెపి అధ్యక్షులు సాయిని మల్లేశం ఉపాధ్యక్ష పదవిలో వేణును నియమి స్తూ ఆదేశా లు జారీ చేశారు, ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ, తన నియామకాని కి కృషిచేసిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, జిల్లా అధ్యక్షుడు మల్లేశం తోపాటు సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు, బీజేపీ పార్టీ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు,



వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు అవగాహన

జూలపల్లి,ప్రభాతవార్త: జూలపల్లి మండలం అబ్బాపూర్ రైతు వేదిక లో గురువారం ప్రత్యేక రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు రైతులను ఉద్దేశించి ప్రసంగిం చారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడు తూ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ ఆధ్వర్యంలో ప్రత్తి కొను గోళ్ళు అవశ్యకత,కేతి బచావో అభియాన్ ప్రారంభ కార్యక్రమం, ఎల్ నినో పరిస్థితులలో ఆరుతడి పంటల ప్రాముఖ్యత గురించి వివరించారు.అదే విధంగా జిల్లా వ్యవసాయ అధికారి బి. శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యంగా రైతులు ఈ యాసంగి సీజన్ లో వరి పంటను వేయకుండా ఆరుతడి పంటలను వేయాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బత్తిని శ్రీనివాస్,జిల్లా మార్కెటింగ్ అధికారి పి. ప్రవీణ్ రెడ్డి ,వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం. శ్రీనాథ్,జిల్లా సీసీఐ ఇంచార్జి బి .రత్నకర్ పాటిల్, మండల వ్యవసాయ అధికారిణి టి. ప్రత్యూష, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొమ్మ పోచాలు, అబ్బాపూర్ సర్పంచ్ దండే వెంకటేశ్వర్లు, పెద్దపూర్ సర్పంచ్ తొగరు శ్రీనివాస్,తేలుకుంట సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్,జూలపల్లి సింగిల్ విండో చైర్మన్ లోక జలపతి రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ కందుకూరి అంజయ్య,వ్యవసాయ మార్కెట్ డెరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, ఎఈఓలు జి .కిరణ్మాయి,డి. శ్రీ వాణి, మార్కెటింగ్ సిబ్బంది, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



కార్మిక వర్గాన్ని విస్మరించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు..

అంతర్గాం, ప్రభాత వార్త : కార్మిక వర్గాన్ని విస్మరించి పరిపాలన కొనసాగిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గం సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యాయని సిపిఎం అనుబంధ సీఐటీయూ జిల్లా నాయకులు భిక్షపతి, ఎం. రామచారీ అన్నారు. గురువారం రామగుండం పట్టణం లోని అంబేద్కర్ చౌక్ వద్ద ఈ నెల 25,26 న తలపెట్టిన చలో హైదరాబాద్ పోస్టర్ ను ఆవిష్కరించి వారు ఈ మేరకు మాట్లాడారు.పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా కార్మికుల కనీస వేతనం 42 వేలు ఉండేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.కార్మిక వర్గానికి నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు. కార్యక్రమం లో సిపిఎం,సీఐటీయూ నాయకులు గుండు కనుకయ్య, మార్త పోచం, రమేష్, సంతోష్, వెంకటేష్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

దళితులకు సబ్‌ప్లాన్ నిధులు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించాలి



పెద్దపల్లి, ప్రభాతవార్త: దళితుల హక్కుల సాధన కు ఐకమత్యంతో ముం దుకు సాగాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపెల్లి లక్ష్మణ్ పిలుపు నిచ్చారు. పెద్దపల్లి జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో సమితి 20వ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పెరిక లక్ష్మణ్ జెండా ఎగురవేయగా, కందుకూరి రాజారత్నం అధ్యక్షత వహించారు. విశాఖపట్నంలో తొలి మహాసభ నిర్వహించుకున్నామని తాళ్లపెల్లి లక్ష్మణ్ తెలిపారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించుకోవాలని, దళితులకు రావాల్సిన సబ్‌ప్లాన్ నిధులు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, పెరిక సతీష్, కల్లపల్లి నవీన్, తాళ్లపెల్లి సురేందర్, అరికెల తిరుపతి, అరకిల రవి తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణకారుల సమస్యల పరిష్కారానికి చలో హైదరాబాద్

సభ పోస్టర్‌ను ఆవిష్కరించిన మెట్‌పల్లి స్వర్ణకార సంఘం నాయకులు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త

:రాష్ట్ర స్వర్ణకారుల సంఘం పిలుపు మేరకు ఈ నెల 24న హైదరాబాద్‌లోని ఎల్బీనగర్ సమీపంలోని సరూర్‌నగర్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న చలో హైదరాబాద్–స్వర్ణకార శంఖారావం భారీ బహిరంగ సభ పోస్టర్‌ను గురువారం మెట్‌పల్లి స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. సంఘ భవనంలో అధ్యక్షుడు వంగల మహేష్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వంగల మహేష్ మాట్లాడుతూ స్వర్ణకారుల వృత్తి పరిరక్షణ, హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్న బహిరంగ సభకు మెట్‌పల్లి పట్టణంతో పాటు మూడు మండలాల గ్రామీణ స్వర్ణకార సంఘాల నాయకులు, సభ్యులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో విశ్వబ్రాహ్మణుల పాత్ర గణనీయమైందని, ఆచార్య కొత్తపల్లి జయశంకర్ ఆశయాలు, ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంత్ చారి బలిదానంతో పాటు పలువురు విశ్వబ్రాహ్మణుల త్యాగాలను గుర్తుచేశారు. అయితే ప్రస్తుతం పేద స్వర్ణకారులు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పెద్ద పెద్ద ఆభరణాల సంస్థల విస్తరణతో సంప్రదాయ చేతివృత్తిపై ప్రభావం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్వర్ణకార సంఘం నాయకులు మాట్లాడుతూ స్వర్ణకారుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి.జీవో ఎంఎస్ నంబర్ 272ను సవరించి



అమలు చేయాలి.అక్రమ రికవరీలను అరికట్టాలి.50 ఏళ్లు నిండిన స్వర్ణకారులకు పింఛన్ సౌకర్యం కల్పించాలి.అన్ని బ్యాంకుల్లో బంగారం అప్రైజర్లకు విధించిన పరిమితులను తొలగించి, సమానమైన కమీషన్ అందించాలి.ఈ డిమాండ్ల సాధన కోసం నిర్వహిస్తున్న స్వర్ణకార శంఖారావం బహిరంగ సభకు స్వర్ణకారులంతా హాజరై తమ హక్కుల పరిరక్షణకు మద్దతు తెలపాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్వర్ణకారుల సంఘం ఉపాధ్యక్షుడు లక్షీ నారాయణ, ఇల్లెందుల కృష్ణమాచారి, జిల్లా సలహాదారు ఇల్లెందుల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు వంగల మహేష్, ఏగ్యరపు వెంకటాద్రి, పట్టణ ఉపాధ్యక్షుడు శ్రీపాద సతీష్, ప్రధాన కార్యదర్శి తొగిటి విద్యాసాగర్, సహాయ కార్యదర్శి కలిగోట లక్ష్మణ్, సిల్వర్ జువెల్లర్స్ సంఘం అధ్యక్షుడు తొగిటి రమేష్, వెండి బంగారం వర్తక సంఘం అధ్యక్షుడు బెజ్జారపు నవీన్, ఏలేశ్వరం నరసయ్య, నాంపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ వేడుకలు



మల్లాపూర్ ప్రభాతవార్త :

మల్లాపూర్ మల్లాపూర్ మండల కేంద్రంలో బతుకమ్మ వేడుకలు గురువారం సాయంత్రం ఘనంగా ప్రారంభం అయినవి.ఆరడుగుల భారీ బతుకమ్మ ను రెడ్డీస్ మహిళ ల ఆధ్వర్యంలో తయారు చేసారు.ఈ బతుకమ్మ ఆకట్టుకున్నది. కార్యక్రమంలో 14వ వార్డు సభ్యురాలు ఏనుగు లక్షి మ్మ తో పాటు మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వ్యాన్ ఓనర్ అసోసియేషన్ కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త:

మెట్‌పల్లి వ్యాన్ ఓనర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షుడిగా హుస్సేన్, ఉపాధ్యక్షుడిగా దయానంద్, కోశాధికారిగా రాజేంద్రప్రసాద్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం అసోసియేషన్ అభివృద్ధికి, సభ్యుల సంక్షేమానికి కృషి చేయాలని పలువురు ఆకాంక్షి ంచారు.

వైద్యురాలికి మెమో జారీ..!

వార్త కథనానికి స్పందన..

మహదేవపూర్, అక్టోబర్ 22, ప్రభాతవార్త

మహదేవపూర్ మండలం కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లో వైద్య సేవలకు ఆటంకం కలుగుతోందంటూ ప్రచురితమైన ప్రభాతవార్త కథనంపై జిల్లా వైద్యాధికారి స్పందించారు. ఈ మేరకు కాళేశ్వరం పీహెచ్‌సీలో విధులు నిర్వహిస్తున్న వైద్యురాలికి గురువారం మెమో జారీ చేశారు. వైద్య సేవల నిర్వహణపై వచ్చిన కథనాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ చర్య చేపట్టినట్లు తెలిసింది. వైద్యాధికారి జారీ చేసిన మెమోతోనైనా వైద్య సేవల నిర్వహణలో మార్పు వచ్చి, రోగులకు మెరుగైన వైద్యం అందుతుందా లేదా అన్నది వేచి చూడాలి.

బిజెపి జిల్లా ఉపాధ్యక్షునిగా ఎర్రబెల్లి సంపత్ రావు నియామకం

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎర్రబెల్లి సంపత్ రావు ఎన్నికయ్యారు.ఈ మేరకు బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం నియామక ఉత్తర్వులు జారీ చేశారు.జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎర్రబెల్లి సంపత్ రావు వరుసగా మూడవసారి ఎన్నిక కావడం పట్ల బీజేపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడిగా మూడవసారి ఎన్నికైన సందర్భంగా ఎర్రబెల్లి సంపత్ రావును బీజేపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన ఎర్రబెల్లి సంపత్ రావు మాట్లాడుతూ నాపై నమ్మకంతో తిరిగి మూడవసారి జిల్లా ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు, కార్యకర్తలకు అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు.వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఆయన నియామకం పట్ల జిల్లా నాయకులు మండల నాయకులు అభిమానులు కార్యకర్తలు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి సీజీఆర్ఎఫ్ కోర్టు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం విద్యుత్ వినియోగదారుల సమస్య పరిష్కార వేదిక (సీజీఆర్ఎఫ్) ఆధ్వర్యంలో ఈ నెల 23వ తేదీ శుక్రవారం తంగళ్లపల్లిలో కోర్టు నిర్వహించనున్నట్లు సంబంధిత అధికారులు పేర్కొన్నారు.ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం1గంట వరకు మండేపల్లి రోడ్డులోని ఫ్రెండ్స్ క్లబ్‌లో ఈ కార్యక్రమం జరగనుంది.తంగళ్లపల్లి,ఇల్లంతకుంట మండలాల పరిధిలోని విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను ఈ వేదికపై తెలియజేసి పరిష్కరించుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు.విద్యుత్ సరఫరా,బిల్లులు,ఇతర విద్యుత్ సంబంధిత సమస్యలపై ఫిర్యాదులు చేసేందుకు ఇది అవకాశమని పేర్కొన్నారు.విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

మెట్‌పల్లి వార్త

పలు సమస్యలపై అరవింద్ ను కలిసిన జిల్లా నాయకులు



మల్లాపూర్ ప్రభాతవార్త,

మల్లాపూర్ మండల పలు సమస్యలపై బిజెపి నిజాంబాద్ ఎంపీ అరవింద్ ను గురువారం మర్యాదపూర్వకంగా కలిసినట్లు జిల్లా బీజేవైఎం అధ్యక్షులు ఇట్టడి శేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మల్లాపూర్ మండలంలోని మోడల్ స్కూల్ వంటగది సమస్య అలాగే గొర్రెపల్లి నుండి మల్లాపూర్ డబల్ రోడ్డు గురించి మాట్లాడినట్టు తెలిపారు. జిల్లాలోని పాఠశాలలు, ఆస్పత్రుల అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. అనంతరం దసరా బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు పందిరి నాగరాజు, బీజేవైఎం యువమోర్చ ఉపాధ్యక్షులు ఆవునూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

కోర్టు వివాదంలో ఉన్న అటవీ భూములకు అనుమతులు ఇవ్వొద్దు



టేకు చెట్ల నరికివేతపై విచారణ జరపాలి.. ఎంపీ ధర్మపురి అరవింద్‌కు వినతి

మల్లాపూర్, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం ఓబులాపూర్ గ్రామ పరిధిలోని అటవీ భూములను కాపాడాలని కోరుతూ గ్రామ సర్పంచ్, వనరక్షణ కమిటీ సభ్యులు ఎంపీ ధర్మపురి అరవింద్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. మల్లాపూర్, రత్నాపూర్ గ్రామాల మధ్య వివాదంలో ఉండి, కోర్టులో కేసులు పెండింగ్‌లో ఉన్న భూములకు అనుమతులు మంజూరు చేయవద్దని కోరారు.సుమారు 60 ఏళ్లుగా గ్రామస్థులు అటవీ భూములను పరిరక్షి స్తున్నారని తెలిపారు. అటవీ ప్రాంతంలో టేకు చెట్ల నరికివేతపై సమగ్ర విచారణ జరిపించాలని, రెవెన్యూ, అటవీశాఖ రికార్డుల ఆధారంగా సర్వే నిర్వహించి భూములకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. చెట్ల నరికివేతలో అధికారుల ప్రమేయం ఉన్నట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. తోటరాజ రెడ్డి రవి నరసయ్య రాజేందర్ శేఖర్ వెంకట్రెడ్డి నరేష్ పాల్గొన్నారు

దాచారం గ్రామానికి బెంచీలు,సూచిక బోర్డు అందజేత

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలంలోని దాచారం గ్రామంలోని ఈదులకంటిపల్లె 5వ వార్డులో ఈదులకంటి నరసింహారెడ్డి జ్ఞాపకార్థం ఆయన తమ్ముడు శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులు బెంచీలు,గ్రామ సూచిక బోర్డును గురువారం అందజేశారు.దాదాపు 30 వేల రూపాయలు విలువచేసే వస్తువులను అందించినట్లు గ్రామస్తులు తెలిపారు.గ్రామ కూడళ్లలో వేసిన బెంచీల వల్ల కూర్చొని సేద తీరడానికి ఉపయోగ పడతాయని గ్రామస్తులు తెలిపారు.కార్యక్రమంలో మారవేణి రాజు,చంద్రశేఖర్ యాదవ్,వాడే శ్రీనివాస్ రెడ్డి,నరికే స్వామి యాదవ్,బూసిరెడ్డి బాల్ రెడ్డి,కళ్లెం రామ్ రెడ్డి,సోమిరెడ్డి సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాలనలో ప్రత్యేక ముద్ర..



సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌గా గరిమ అగ్రవాల్ బాధ్యతలు స్వీకరించి అక్టోబర్ 23 నాటికి ఏడాది కాలం పూర్తయింది. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు అర్హులందరికీ పకడ్బందీగా అందేలా, అభివృద్ధి పనులు శరవేగంగా సాగేలా ఆమె పరిపాలనలో తనదైన ప్రత్యేక ముద్ర వేశారు. విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం, పర్యాటకం తదితర అన్ని రంగాలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ జిల్లాను ప్రగతి పథంలో నడిపిస్తున్నారు.

అర్హుల సొంతింటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. క్షేతస్థాయిలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌తో కలిసి పర్యటిస్తూ పనుల పురోగతిని సమీక్షి స్తున్నారు. ఏడాది కాలంలో 3 వేలకు పైగా ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటూ రాష్ట్రంలోనే జిల్లాను ముందంజలో నిలిపారు. మెరుగైన వసతులుప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కెజిబివి, అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేస్తూ బోధనా ప్రమాణాలను, కామన్ డైట్ మెనూ అమలును స్వయంగా పరిశీలిస్తున్నారు. విద్యార్థుల భద్రత, పరిశుభ్రత కోసం సీసీ కెమెరాలు, ఇన్సినిరేటర్లు, ఇన్వర్టర్లు, ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేయించారు. 10వ తరగతి విద్యార్థుల్లో మనోధైర్యాన్ని నింపుతూ ఉన్నతవిద్య వైపు మార్గదర్శనం చేస్తున్నారు.చిన్నారులు, గర్భిణులు, బాలింతల ఆరోగ్యం కోసం అంగన్వాడీ కేంద్రాల్లో ఖిప్రతి మంగళవారం 10 నిమిషాలుఖి పేరిట ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అసంపూర్తిగా ఉన్న 48 అంగన్వాడీ భవనాలను రూ.3 కోట్ల నిధులతో పూర్తి చేయించడమే కాకుండా, వీబీ జీ రామ్ జీ కింద ఉపాధి హామీ పనుల్లో జిల్లాను రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిపారు.

బీజేపీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం

మోత్కూర్ అక్టోబర్ 22 ప్రభాతవార్త

బీజేపీ మోత్కూర్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో గురువారం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా పట్టభద్రులను కలిసి ఓటరు నమోదుపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. 2026 నవంబర్ 1 నాటికి డిగ్రీ పూర్తి చేసి మూడేళ్లు పూర్తయిన పట్టభద్రులు ఓటరు నమోదుకు అర్హులని తెలిపారు. గతంలో ఓటరుగా నమోదైన వారు సైతం కొత్తగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలోబీజేపీ పట్టణ అధ్యక్షురాలు చాడ మంజుల, ఎమ్మెల్సీ ఎన్రోల్మెంట్ జిల్లా కోకన్వీనర్ గౌరు శ్రీనివాస్, మోత్కూర్ పట్టణ ఎమ్మెల్సీ ఎన్రోల్మెంట్ కన్వీనర్ పోచం సోమయ్య, కోకన్వీనర్ జినుకల దశరథ, ఆత్మకూరు మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్, యశ్వంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చేనేత సంఘం ఎన్నికల హామీలను నెరవేర్చాలి

మోత్కూర్ అక్టోబర్ 22 ప్రభాతవార్త

మోత్కూర్ చేనేత సహకార సంఘానికి ఇటీవల జరిగిన ఎన్నికల సందర్భంగా ఎన్నికైన చైర్మన్ వంగరి రాములు పాలకవర్గం ప్రకటించిన హామీలని ్నంటినీ నెరవేర్చాలని కోరుతూ సంఘం మేనేజర్ వేముల నర్సయ్యకు గురువారం పద్మశాలి సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. సహకార సంఘానికి వచ్చిన ఆదాయం ,భవనాల ద్వారా వచ్చిన కిరాయి, వస్త్రాల ఉత్పత్తి ద్వారా వచ్చిన లాభాలు, ప్రతి నెల నోటీస్ బోర్డ్ పై ప్రదర్శిస్తామని నాలుగు నెలలు గడిచిన హామీలు అమలు కావడం లేదని వినతిపత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం మాజీ డైరెక్టర్ కూరపాటి రాములు, పద్మశాలి సంఘం నాయకులు, సంఘ సభ్యులు పసునూరి యాదయ్య, కొక్కుల సత్యనారాయణ, గుర్రం రవి, రేగోటి లక్షీ ్మనారాయణ, మహేశ్వరం ఏకాంబరం తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ భవన్ లో కొమరం భీమ్ జయంతి వేడుకలు



సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

తెలంగాణ భవన్ లో కొమురం భీమ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం కొమరం భీం జయంతి సందర్భంగా బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనమైన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జల్, జంగల్, జమీన్" నినాదంతో ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన కొమురం భీమ్ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన త్యాగం, ధైర్యం, పోరాట స్ఫూర్తి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బాలు, నాగరాజు,ఎల్లారెడ్డిపేట మండల సెస్ డైరెక్టర్ కృష్ణహరి, ఫ్యాక్స్ చైర్మన్ కృష్ణరెడ్డి, మాజీ సెస్ డైరెక్టర్ మల్లారెడ్డి, తంగళ్లపల్లి మండల అధ్యక్షులు గజాబింకర్ రాజన్న,మాజీ ఎంపిపి చంద్రయ్య , అమర్ , శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లిలో పండుగ సాయన్న జయంతి వేడుకలు

..తంగళ్లపల్లి,ప్రభాతవార్త



..తంగళ్లపల్లి మండల కేంద్రంలో తెలంగాణ వీరుడు, రాబిన్ హుడ్ పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు బోస్ల శ్రీశైలం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి ముదిరాజ్ సంఘం నాయకులు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనను ఎదిరించి,పేదల పక్షాన నిలబడి పోరాడిన యోధుడు పండుగ సాయన్న అని, ఆయన పోరాట స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ముదిరాజ్ ల ఆత్మగౌరవానికి ప్రతీక పండుగ సాయన్న అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మునిగల రాజు,గండి లచ్చపేట సర్పంచ్ జంగిటి అంజయ్య,ముదిరాజ్ సంఘం నాయకులు పెద్దన్న,రంగు అంజయ్య,చిట్యాల వెంకన్న,బాబు, కిషన్,మల్లేశ్,బాలమల్లు.లక్ష ్మణ్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేదల కోసం పోరాడిన యోధుడు పండుగ సాయన్న

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

బడుగు,బలహీన వర్గాల ప్రజల కోసం,తాడిత పీడిత జనాల కోసం అలుపెరగని పోరాటం చేసిన గొప్ప యోధుడు పండుగ సాయన్న అని మాజీ జెడ్పీటీసీ కోడి అంతయ్య అన్నారు.సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన పండుగ సాయన్న జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని,సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పండుగ సాయన్న జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం అభినందనీయమని తెలిపారు.నిజాం రజాకార్ల అరాచకాలను ఎదిరించి, పేద ప్రజలకు అండగా నిలిచిన సాయన్న చరిత్రను నేటి తరానికి తెలియజేయాల్సి న అవసరం ఉందన్నారు.పండుగ సాయన్న జయంతి వేడుకలను కేవలం ముదిరాజ్ లే కాకుండా, బడుగు బలహీన వర్గాల ప్రజలందరూ జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

సిరిసిల్ల వార్త

ఆయుష్ శాఖలో పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

ొసిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



ఆయుష్ శాఖలో నేషనల్ ఆయుష్ మిషన్ ద్వారా అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన వివిధ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం ప్రకటనలో తెలిపారు.అభ్యర్థులు తమ దరఖాస్తులను శుక్రవారం 23 వ తేదీ ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఈ నెల 29వ తేదీ వరకు అందజేయాలని సూచించారు. వివరాల కోసం సంబంధిత వెబ్ సైట్ లో ఉన్నాయని తెలిపారు.

ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు

ొసిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

: పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలను బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండుగ సాయన్న ముదిరాజ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన అందించిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ లక్షీ ్మనారాయణ, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, జిల్లా సహకార శాఖ అధికారి రామకృష్ణ, ముదిరాజ్ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

17వ పోలీస్ బెటాలియన్ సాయన్న జయంతి వేడుకలు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త



: రాజన్న సిరిసిల్ల జిల్లా సర్దాపూర్‌లోని 17వ (ఐఆర్) పోలీస్ బెటాలియన్‌లో గురువారం పండుగ సాయన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి బెటాలియన్ అడిషనల్‌కమాండెంట్ సురేష్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా బెటాలియన్ అడిషనల్ కమాండ్ గారు మాట్లాడుతూ పండుగ సాయన్న తెలంగాణ ప్రాంతంలో ప్రజల మధ్య విశేష గుర్తింపు పొందిన చారిత్రక వ్యక్తిగా ప్రసిద్ధి చెందారు.దానధర్మాలు చేసిన ప్రజా నాయకుడిగా, తెలంగాణ రాబిన్‌హుడ్ గా సుపరిచితుడు అన్నారు . ఈ కార్యక్రమంలో బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్లు రాందాస్, రాజు,సంజీవరెడ్డి మరియు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా పండగ సాయన్న జయంతి వేడుకలు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలను జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా పండుగ సాయన్న ముదిరాజ్ చిత్రపటానికి జిల్లా ఎస్పీ మహేష్ బి గితే పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి,ఆయన అందించిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో సి.ఐ రవి, ఆర్.ఐ రమేష్, ఎస్.ఐ కిరణ్, ఆర్.ఎస్.ఐ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

25న యంగ్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ శంకుస్థాపన

ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల మండలం రూరల్ తాటిపల్లి,మొరపల్లి శివారులోని 25 ఎకరాల విశాలమైన స్థలంలో జగిత్యాల నియోజకవర్గానికి మంజూరైన తెలంగాణ ప్రతిష్టాత్మక యంగ్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి 2026 అక్టోబర్ 25న ఆదివారం రోజున శంకుస్థాపన జరగనుంది.తెలంగాణ రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్,అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ల చేతుల మీదుగా ఈ భూమిపూజ కార్యక్రమం వైభవంగా నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ స్థానిక నాయకులు, ప్రభుత్వ అధికారులతో కలిసి నిర్మాణ స్థలాన్ని శంకుస్థాపన సభా ప్రాంగణాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని,అందులో భాగంగానే ఈ అత్యాధునిక యంగ్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల మంజూరైందని తెలిపారు.25 ఎకరాల విస్తీర్ణంలో రూపుదిద్దు కోనున్న ఈ పాఠశాల ద్వారా నియోజకవర్గ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అత్యుత్తమ వసతులు అందుబాటులోకి వస్తాయని, ఇది ప్రాంతీయ విద్యార్థుల భవిష్యత్తుకు గొప్ప వరంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ శంకుస్థాపన మహోత్సవాన్ని విజయవంతం చేసేందుకు సంబంధిత అధికారులు,ప్రజాప్రతినిధులు పరస్పరం సమన్వయం చేసుకుంటూ అన్ని ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు గజంగి నందయ్య,ఎఎంసి చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి,



పిఎసిఎస్ చైర్మన్ కొలుగూరి దామోదర్ రావు, టిపిసిసి కార్యదర్శి బండ శంకర్,మాజీ జడ్పీటీసీ పెండెం రాములు,సర్పంచులు కట్ట రాజేందర్ గంగారెడ్డి ఆనంద్ రెడ్డి,ఎమ్మార్వో హకీం,మండల పార్టీ అధ్యక్షుడు బాల ముకుందం, మాజీ ఏఎంసి చైర్మెన్ నక్కల రవీందర్ రెడ్డి,సీనియర్ నాయకులు సమీండ్ల శ్రీనివాస్,ఏఎంసి వైస్ చైర్మన్ అబ్బూరి మల్లేశం అసెంబ్లీ యూత్ అధ్యక్షులు భూమా రెడ్డి,కౌన్సిలర్ లు తిరుమలయ్య, కమల్,ఏఎంసి డైరెక్టర్ గడ్డం గంగారెడ్డి,ప్యాక్స్ డైరెక్టర్ నీరటి గంగారెడ్డి, శ్రీనివాస్,నలువలసురేష్ తిరుపతి,దాసరి సతీష్, నరేష్,మాజీ సర్పంచ్ గంగారం,సదానందం టిల్లు,ప్రవీణ్ రావు,అధికారులు పాల్గొన్నారు.

పల్లెల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ జాబితాపూర్, మోరపల్లి, చలిగల్, పోలాస, బాలపెల్లి తదితర గ్రామాల్లో గురువారం బతుకమ్మ వేడుకలు అత్యంత కోలాహలంగా,వైభవంగా ముగిశాయి. పూర్వకాలం నుంచి వస్తున్న ఆచార వ్యవహారాలను ప్రతిబింబిస్తూ, గ్రామీణ సంస్కృతికి అద్దంపట్టేలా ఈ పండగ వేడుకలు జరిగాయి.ఉదయం నుంచే గ్రామాలలోని ప్రతి ఇల్లు పూల శోభతో కళకళలాడింది.గుమ్మడి, తంగేడు,గడ్డిపూలు,గులాబీ,చామంతి,బంతి వంటి రంగురంగుల పూలను సేకరించి,అత్యంత భక్తిశ్రద్ధలతో బతుకమ్మలను తీర్చిదిద్దారు. సాయంత్రం వేళకు మహిళలు,యువతులు, చిన్నారులు సరికొత్త సాంప్రదాయ వస్త్రధారణతో అలంకరించుకుని,తమ ఇళ్లలో తయారు చేసిన బతుకమ్మలతో గ్రామాల్లోని ప్రధాన కూడళ్లకు చేరుకోవడంతో వీధులన్నీ పండుగ శోభను సంతరించుకున్నాయి.కూడళ్ల వద్ద బతుకమ్మలను వరుసగా ఉంచి,వాటి చుట్టూ మహిళలందరూ వలయంగా తిరుగుతూ బతుకమ్మ పాటలు పాడారు.జానపద బాణీల్లో పాడిన పాటలు ఊరంతా మారు మోగాయి. యువతులు,మహిళలు తాళాలు వేస్తూ, కోలాటాలు ఆడుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు.చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు ప్రతీ ఒక్కరూ ఈ పండగ సంబరాల్లో పాలుపంచుకున్నారు.పలుచోట్ల ఉత్సాహంగా సాగిన కోలాట నృత్యాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి.చివరి ఘట్టంగా సాయంత్రం ప్రదోష వేళ మహిళలందరూ బతుకమ్మలను తమ తలపై ధరించి చెరువులు,కుంటలు,సమీప జలవనరుల వైపు ఊరేగింపుగా బయలుదేరారు. శోభాయాత్రగా సాగిన ఈ ఊరేగింపులో పల్లె వీధులన్నీ పూలవనాలుగా మారాయి. జలవనరుల ఒడ్డున బతు



కమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించి,పసుపు, కుంకుమలు సమర్పించారు. అనంతరం నీటిలో భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు.నిమజ్జనం పూర్తి అయిన తర్వాత మహిళలు ఒకరికొకరు వాయనాలు ఇచ్చిపుచ్చుకుని పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ పండగ వేడుకలు ప్రశాంతమైన వాతావరణంలో,అత్యంత భక్తిశ్రద్ధల మధ్య ముగిశాయి.గ్రామాల్లో ఎలాంటి అసౌకర్యం కలగకుండా స్థానిక ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు,గ్రామ పెద్దలు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.జలవనరుల వద్ద విద్యుత్ దీపాల అలంకరణతో పాటు రక్షణ చర్యలు చేపట్టారు.గ్రామీణ ప్రాంతాల్లో సాంస్కృతిక వైభవం వికసించేలా సాగిన ఈ వేడుకల్లో పల్లె ప్రజలందరూ ఐక్యంగా పాల్గొని విజయవంతం చేశారు.

పేదలకు సీఎం సహాయనిధి అండ

111 మంది లబ్ధిదారులకు రూ.52.04 లక్షల చెక్కుల పంపిణీ

ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: పేదలకు సీఎం సహాయ నిధి ఎంతో అండగా ఉన్నదని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల పట్టణంలోని మోతే రోడ్డు జిల్లా పార్టీ కార్యాలయంలో జగిత్యాల పట్టణానికి చెందిన 111 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ.52,04,450 విలువైన చెక్కులను జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ గారు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ గారు మాట్లాడుతూ అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎం సహాయనిధి ఎంతో అండగా నిలుస్తోందని అన్నారు. చికిత్స ఖర్చుల భారంతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తూ భరోసా కల్పిస్తోందని తెలిపారు.జగిత్యాల నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం సహాయనిధి ద్వారా సహాయం అందేలా తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజంగి నందయ్య మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ ,వైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి పాక్స్ చైర్మెన్ దామోదర్ రావు మాజీ మున్సిపల్ చైర్మన్ అడువల జ్యోతి లక్ష్మణ్ ,సెక్రటరీ బండ శంకర్ గట్టు సతీష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కౌన్సిలర్ లు,కో ఆప్షన్ సభ్యులు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



జగిత్యాల వార్త



ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



పండుగ సాయన్నముదిరాజ్ జయంతిని పురస్కరించుకుని జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ పండుగ సాయన్నముదిరాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. పెత్తందారుల అన్యాయాలకు ఎదురొడ్డి నిలిచిన ధైర్యశాలి అణగారిన ప్రజల కన్నీళ్లు తుడుస్తూ, ఆకలితో అలమటించే పేదలకు అండగా నిలిచి, ప్రజల గుండెల్లో చెరగని స్థానం సంపాదించుకున్న ప్రజావీరుడని,అధికారం, ఆధిపత్యం కొందరి చేతుల్లోనే ఉన్న కాలంలో, అన్యాయాన్ని ప్రశ్నించి, పేదల పక్షాన నిలబడటమే నిజమైన ధైర్యమని తన పోరాటాల ద్వారా చాటిచెప్పిన సాయన్న జీవితం తరతరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆత్మగౌరవం కోసం, సమానత్వం కోసం, ఆకలిలేని సమాజం కోసం సాగిన పోరాటానికి ప్రతీక పండుగ సాయన్న గారు అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి చేతన్ నితిన్ ఆర్.ఐ. వేణు, సైదులు తో పాటు సిబ్బంది పాల్గొని పండుగ సాయన్న గారికి ఘనంగా నివాళులు అర్పించారు.

కుష్ఠు వ్యాధిని ముందే గుర్తిస్తే వైకల్యాన్ని నివారించవచ్చు



జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల మండలం ధరూర్ గ్రామంలో కొనసాగుతున్న కుష్ఠు వ్యాధి సర్వేను జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సుజాత గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఇంటింటికీ వెళ్లి నిర్వహిస్తున్న సర్వే తీరును,రికార్డులను పరిశీలించి,100 శాతం ఇళ్లను పూర్తిచేస్తూ ఏ ఒక్క కేసు కూడా మిస్ కాకూడదని సిబ్బందిని ఆదేశించారు.ఈ సందర్భంగా డాక్టర్ సుజాత మాట్లాడుతూ,కుష్ఠు వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి క్రమం తప్పకుండా మందులు వాడితే వైకల్యాన్ని పూర్తిగా నివారించవచ్చని తెలిపారు. చర్మంపై తెల్లటి లేదా ఎర్రటి మచ్చలు ఉండటం, ఆ ప్రాంతంలో స్పర్శ తెలియకపోవడం, తిమ్మిర్లు, చేతులు, కాళ్లలో బలహీనత వంటివి ఈ వ్యాధి ముఖ్య లక్షణాలని వివరించారు. ప్రజలు ఈ వ్యాధి పట్ల ఎలాంటి భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదని,ఇది పూర్తిగా నయం అయ్యే వ్యాధి అని స్పష్టం చేశారు. అంతేకాకుండా ఇది తాకితే వచ్చే అంటువ్యాధి కాదని,వంశపారంపర్యంగా కూడా రాదని పేర్కొన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా మల్టీ డ్రగ్ థెరపీ మందులు లభిస్తాయని,వీటిని 6 నుండి 12 నెలల పాటు వాడితే వ్యాధి పూర్తిగా సమసిపోతుందని డాక్టర్ సుజాత తెలిపారు. లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని లేదా ఆశా వర్కర్లకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.క్షేత్ర స్థాయిలో విశేష కృషి చేస్తున్న ఆరోగ్య సిబ్బందిని ఈ సందర్భంగా ఆమే అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్,కల్లెడ పిహెచ్సి వైద్యాధికారులు, ఎంఎల్ హెచ్ పిలు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు,ఫీల్డ్ స్టాఫ్ పాల్గొన్నారు.

కుష్టు వ్యాధికి చికిత్స కంటే నివారణ ముఖ్యం

కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త :

కుష్టు వ్యాధి చికిత్స కంటే నివారణ ముఖ్యం అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాజగోపాల్ రావు పిలుపునిచ్చారు. యూపీహెచ్‌సీ మోతాజ్ ఖానాలో కుష్టు వ్యాధి గుర్తింపు ప్రచార కార్యక్రమంను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఏంహెచ్ఓ మాట్లాడుతూ ప్రజల్లో కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించడంతో పాటు వ్యాధి లక్షణాలను ముందస్తుగా గుర్తించడం, అనుమానిత కేసులను గుర్తించి తగిన వైద్య చికిత్స అందించడం ఈ ప్రచారం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. మంగళవారం నుండి నవంబర్ 4 వరకు 14 రోజుల పాటు ఈ ప్రచారం కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. కుష్టు వ్యాధిని ప్రారంభ దశలో గుర్తించి, పూర్తిస్థాయిలో చికిత్స పొందడం ద్వారా వైకల్యాలను నివారించవచ్చని తెలిపారు. కుష్టు వ్యాధి పట్ల అపోహలు, వివక్ష విడనాడి, లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని



సంప్రదించాలని ప్రజలకు సూచించారు. ఆరోగ్య సిబ్బంది ప్రజలకు కుష్టు వ్యాధి లక్షణాలపై అవగాహన కల్పించి, అనుమానిత లక్షణాలు ఉన్నవారిని గుర్తించి వైద్య పరీక్షలకు పంపించాలని ఈ సందర్భంగా సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఇమ్రాన్ ఖాన్, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ముదిరాజ్ పండుగ సాయన్న జయంతి వేడుకలు

చిగురుమామిడి, ప్రభాత వార్త :

పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర పండుగగా అధికారికంగా ప్రకటించడం జరిగినది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని చిగురుమామిడి మండల కేంద్రంలో మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు పెసరి రాజేశం ఆధ్వర్యంలో గురువారం పండుగ సాయన్న ముదిరాజ్ జయంతిని అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో చిగురుమామిడి గ్రామ మండల ప్రజా ప్రతినిధులు మండలంలోని అన్ని గ్రామాల ముదిరాజ్ కుల సంఘాల అధ్యక్షులు సంఘం సభ్యులు అందరూ పాల్గొని పండుగ సాయన్న జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. పండుగ సాయన్న పోరాట స్ఫూర్తిని, ధైర్య సాహసాలను ఆదర్శంగా తీసుకొని పేద ప్రజలకు ఎల్లప్పుడు అండగా నిలిచి, వారి హక్కుల కోసం పోరాడాలని, పండుగ సాయన్న ఆశయాలను భావి తరాలకు అందించాలని నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో ఏ ఎం సి చైర్మన్ కంది తిరుపతి రెడ్డి,పాక్స్ చైర్మన్ చిటుమల్ల



రవిందర్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మార్కరాజుకుమార్,స్థానిక సర్పంచ్ ఆకవరం భవాని శివప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అందె సురేష్, వివిధ గ్రామాల సర్పంచులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

భీమారం మండలంలో ఆటపాటలతో మార్మోగిన పల్లెలు.

.సంప్రదాయబద్ధంగా సద్దుల బతుకమ్మ వేడుకల ముగింపు

భీమారం, ప్రభాతవార్త:

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ భీమారం మండలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా ముగిసింది. తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో పూజించిన బతుకమ్మలను మహిళలు, యువతులు గురువారం ఆటపాటలతో ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ తిరుగుతూ పాటలు పాడారు. అనంతరం స్థానిక చెరువులు, నీటి వనరుల వద్ద నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో మహిళల ఐక్యత, ఆత్మీయత, తెలంగాణ సంస్కృతిపై ఉన్న అభిమానం ప్రతిబింబించాయి. బతుకమ్మ కేవలం పూల పండుగ మాత్రమే కాదు.. ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధానికి, తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు ప్రతీక. తరతరాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయం



తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని చాటిచెబుతోంది. నిమజ్జనాల సందర్భంగా చెరువులు, కుంటలు కలుషితం కాకుండా పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం కూడా ఉంది.

కొమరం భీమ్ స్ఫూర్తితో ఆదివాసి గిరిజన హక్కుల కోసం పోరాడాలి

గిరిజన సామాజిక చైతన్య వేదిక అధ్యక్షులు గుగులోత్ కిషన్ నాయక్

మహబూబాబాద్ టౌన్,అక్టోబర్22,ప్రభాతవార్త:

కొమరంభీం ఉద్యమ స్ఫూర్తితో నేటి ఆదివాసి గిరిజనులు తమ హక్కుల సాధనకై పోరాటాలు చేయాలని గిరిజన సామాజిక చైతన్య వేధిక వ్యవస్థాపక అధ్యక్షులు గుగులోతు కిషన్‌నాయక్ అన్నారు. గురువారం కొమురంభీం జయంతిని పురస్కరించుకొని ఆయా సంఘాల నాయకులతో కలసి స్థానిక కొమరం భీం విగ్రహానికి పూలమాలల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ గిరిజన హక్కులు, చట్టాలు పిసా చట్టం,1/70చట్టం, అడవి హక్కుల చట్టం, ఐదు ఆరు షెడ్యూల్లో ప్రత్యేక చట్టాలను అమలు కోసం కొమరం భీమ్ స్ఫూర్తితో గిరిజన హక్కుల కోసం ఐక్య పోరాటానికి సిద్ధం కావాలని కిషన్ నాయక్ పిలుపునిచ్చారు. కేంద్రప్రభుత్వం అడవిలో ఉన్న ఖనిజాల సంపదను కార్పోరేట్‌సంస్థలకు దారాదత్తం చేయడానికి కుట్రలు పన్ని అడవి నుండి ఆదివాసులను తరివేయడం వారిని నిరాశ్రయులను చేయడం సిగ్గుచేటని అన్నారు.అడవిపై సర్వహక్కులు ఆదివాసులవేనని అన్నారు. వెంటనే ఆదివాసీలో మీద జరుగుతున్న దాడులను అత్యాచారాలను ఆపాలని, ఆదివాసి చట్టాలను అమలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో



సేవలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు వెంకన్న నాయక్, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చాగంటి ప్రభాకర్, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాపట్ల వీరన్న, ఎంఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి దుంపల్లి అనిల్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు దేవత్ హేమానాయక్, ఎన్ హెచ్ పి ఎస్, కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు మంగీలాల్ నాయక్, విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు పోలేపాక వెంకన్న, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు నాయక్, సేవాలాల్ సేన జాతీయ కోర్ కమిటీ నాయకులు మోతిలాల్ నాయక్, సుమలత పద్మ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ వార్త

పేదల పక్షాన నిలిచిన ప్రజా నాయకుడు పండుగ సాయన్న

కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్,ప్రభాతవార్త :



నిజాం కాలంలో పెత్తందార్ల అన్యాయాలకు, దొరల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి ఎంతో మంది పేదలకు అండగా నిలిచిన నిలిచిన మహనీయుడు పండుగ సాయన్న అని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. గురువారం నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) లో పండుగ సాయన్న జయంతి కార్యక్రమాన్ని బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, డీఆర్వో స్వామి, బీసీ సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్,జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం ఇతర అధికారులు, ముదిరాజ్ సంఘం నాయకులు సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సొంతంగా సైన్యం ఏర్పాటు చేసుకొని దోపిడీ చేస్తున్న దొరలకు వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. సమాజంలోని అణగారిన వర్గాలకు అండగా నిలిచారని పేర్కొన్నారు.

గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పదవిని బీసీలకు కేటాయించాలి

బిసి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్.

కరీంనగర్, ప్రభాతవార్త



:నవంబర్ రెండవ వారంలో భర్తీ కానున్న గవర్నర్ కోట నామినేటెడ్ ఎమ్మెల్సీ పదవి బీసీలకు కేటాయించాలని అధికార పార్టీ బిసి అభ్యర్థులకు బీసీ ఉద్యమానికి బలహీన వర్గాల కోసం జీవితాన్ని త్యాగం బిసి నాయకులకు మద్దతు ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం పక్షాన కోరుతున్నామని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ అన్నారు..బలహీన వర్గాల, నిరుద్యోగ, విద్యార్థుల సమస్యల కొరకు పోరాటం చేసే అవకాశానికి గవర్నర్ కోటాఎమ్మెల్సీగా బీసీల నుండి ఎలాంటి పోటీ చేయకుండా పార్టీలు అవకాశం కల్పించాలని బీసీ సంఘాల పక్షాన అధికార పార్టీలను కోరడం జరుగుతుందని తెలిపారు..

జనాభా గణనకు పటిష్ఠ ప్రణాళిక

గణన బ్లాకుల గుర్తింపుపై అధికారులకు శిక్షణ.

ములుగు జిల్లా బ్యూరో ప్రభాతవార్త, అక్టోబరు 22:

జనాభా గణన-2027 రెండో దశ నిర్వహణకు సంబంధించి క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు రెండు రోజుల శిక్షణ తరగతులు గురువారం ప్రారంభమయ్యాయి. ములుగు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సీహెచ్. మహేందర్ ప్రారంభించారు. అక్టోబరు 22, 23 తేదీల్లో శిక్షణ కొనసాగనుంది. జనాభా గణన రెండో దశలో భాగంగా గణన బ్లాకులు, ఉప గణన బ్లాకుల ఏర్పాటు నాయుడు శిక్షణ అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కృష్ణవేణి, సంబంధిత శాఖల అధికారులు, అదనపు ఛార్జీ అధికారులు, ముఖ్య కార్యనిర్వహణ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, గణాంక అధికారులు, ఈడీఎం తదితరులు పాల్గొన్నారు.

స్పర్శలేని మచ్చలుంటే వెంటనే పరీక్షలు చేయించుకోవాలి

పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ మధుకర్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

శరీరంపై స్పర్శలేని రాగి రంగు మచ్చలు కుష్ఠు వ్యాధి లక్షణాలు కావచ్చని, వాటిని గుర్తిస్తే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకోవాలని చెల్పూర్ పిహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మధుకర్ సూచించారు. గురువారం చెల్పూర్ గ్రామంలో కుష్ఠు వ్యాధిగ్రస్తుల గుర్తింపు (ఎల్.సి.డి.సి) పక్షోత్సవాల్లో భాగంగా వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ మధుకర్ మాట్లాడుతూ... అక్టోబర్ 22 నుంచి నవంబర్ 4 వరకు ఆశా కార్యకర్తలు ఇంటింటికి తిరిగి వ్యాధి లక్షణాలపై అవగాహన కల్పిస్తారన్నారు. ప్రాథమిక దశలోనే వ్యాధిని గుర్తించి, ఎండీటీ ద్వారా చికిత్స తీసుకుంటే పూర్తిగా నయమవుతుందని, వైకల్యాన్ని నివారించవచ్చని స్పష్టం చేశారు. సమాజంలో వ్యాధిగ్రస్తుల పట్ల



ఎవరూ వివక్ష చూపవద్దని కోరారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు ఎస్. రమేష్, లక్షి ్మ, అనిత, వైద్య సిబ్బంది శారద, సత్యం, లక్ష ్మణ్, సమ్మయ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులు నేల ఆరోగ్యాన్ని కాపాడాలి

ఎల్ నినో పరిస్థితుల వల్ల వరి పంట సాగును తగ్గించాలి

జిల్లా అదనపు కలెక్టర్ డి శ్రీనివాస్ రెడ్డి

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త

;రైతులు నేల ఆరోగ్యాన్ని కాపాడాలని జిల్లా అదనపు కలెక్టర్ డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఖేతి బచావో అభియాన్ శిక్షణ కపాస్ కాంతి యాప్ ద్వారా పత్తి కొనుగోలు కార్యక్రమాలను ప్రత్యేక రైతు నేస్తం కార్యక్రమం ద్వారా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు రాష్ట్ర స్థాయి సెక్రటేరియట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ మాధ్యమం ద్వారా ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని 45 రైతు వేదికలలో ప్రసారం చేయడం జరిగింది.జమ్మికుంట మండలంలోని ఆబాది జమ్మికుంట రైతువేదిక నుండి అదనపు కలెక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయి నుండి లాంచింగ్ కార్యక్రమ అనంతరం ఖేతి బచావో అభియాన్ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లాలో అదనపు కలెక్టర్ డి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు పూర్వ కాలంలో వర్షాభావ పరిస్థితులు ఎదురైన సందర్భంలో కరువులు ఏర్పడి సరిపడ ఆహారం దొరక్క ఇక్కట్లు పడ్డ తరుణంలో ఎంఎస్ స్వామినాథన్ భారత దేశంలో అధిక దిగుబడిని ఇచ్చే వంగడాలను అందిస్తూ, రసాయన ఎరువుల వాడకం ద్వారా హరిత విప్లవం ఫలాలను మనకు అందించడం జరిగిందని తెలిపారు. ఇప్పుడు భారత దేశం ఆహార ధాన్యాలను పండించడంలో స్వయం సమృద్ధి సాధించినందున రసాయన ఎరువుల వాడకాన్ని క్రమేపీ తగ్గిస్తూ, సమగ్ర ఎరువుల యాజమాన్యం పాటిస్తూ ఆరోగ్యకరమైన పంట దిగుబడులను పొందాలని సూచించారు. ప్రస్తుత ఎల్నినో పరిస్థితులలో హైడల్ పవర్ ఉత్పత్తి పూర్తి స్థాయిలో తగ్గినందున రైతులు ప్రభుత్వం సూచించిన విధంగా వరి పంటను సాధ్యమైనంత వరకు తగ్గించాలని కోరారు. నీటి వసతి ఉన్న రైతులు వీలైనంత వరకు పెసర, మినుము, కుసుమ, నువ్వులు,పొద్దుతిరుగుడు, మంచి శనగ, బుడ్డ శనగ, మొక్క జొన్న పంటలను ఎక్కువ విస్తీరంలో సాగు చేయాలని తెలిపారు.జిల్లా వ్యవసాయ అధికారి బి చత్రు నాయక్



మాట్లాడుతూ ప్రభుత్వ సూచనలు రైతులు ఎప్పటికప్పుడు పాటించాలని కోరారు. పెసర, మినుము, కుసుమ,మొక్క జొన్న, మంచి శనగ, పొద్దు తిరుగుడు, వేరు శనగ విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచడం జరిగిందని రైతు రిజిస్ట్రీ చేసుకున్న రైతులకు ఇట్టి విత్తనాలను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం ఓపెన్ మార్కెట్ లో పత్తి ధర ఎంఎస్పి కన్న ఎక్కువ ఉందని తరువాత రోజులలో రేట్ తగ్గిన సందర్భంలో సీసీఐ కి అమ్మవచ్చని తెలిపారు.కృషి విజ్ఞాన కేంద్ర ప్రధాన శాస్త్రవేత్త కే వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ భూమి ఆరోగ్యం మనిషి ఆరోగ్యం లాగే చాలా ప్రధానమైనది ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు కొరకు రైతులను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు.జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పంట అమ్మకాల కొరకు అన్ని ఏర్పాట్లను చేయడం జరిగిందని, రైతులు తక్కువ ధరకు తమ దిగుబడులను అమ్మకుండా, నాణ్యమైన దిగుబడులను వ్యవసాయ మార్కెట్ లో ఎంఎస్పి ధరకు అమ్ముకోవాలని సూచించారు.కార్యక్రమం లో సహాయ వ్యవసాయ సంచాలకులు గుండా సునీత, వ్యవసాయ మార్కెట్ కమిటీ సీనియర్ సెక్రటరీ మల్లేశం, మండల వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్, సెక్రటరీ రాజా, డీలర్లు, వ్యవసాయ విస్తరణ అధికారులు రాజేష్,సాయి కుమార్, అచ్యుత్, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే భూభారతి

డిజిటల్ రీసర్వేతో వివాదాలకు శాశ్వత చెక్

కాట్రపల్లి గ్రామసభలో ఏడీ కిషన్‌రావు వెల్లడి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

దశాబ్దాలుగా రైతులను వేధిస్తున్న భూ వివాదాలకు శాశ్వత ముగింపు పలికేందుకే ప్రభుత్వం ఖిభూభారతిఖి డిజిటల్ రీసర్వే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ జిల్లా ఏడీ కిషన్ రావు స్పష్టం చేశారు. గురువారం హుజురాబాద్ మండలం కాట్రపల్లిలో సర్పంచ్ పెరుమాండ్ల హైమావతి అధ్యక్షతన రీ సర్వేపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వందేళ్ల క్రితం నిజాం హయాంలో రూపొందించిన నక్షాలు, సేత్వార్లు చిరిగిపోయి క్షేత్రస్థాయిలో భూ విస్తీర్ణాల పరంగా తీవ్ర వ్యత్యాసాలు వస్తున్నాయన్నారు. ఈ లోపాలను సరిదిద్ది, ప్రతి అంగుళాన్ని అత్యాధునిక రోవర్ పరిజ్ఞానంతో (అక్షాంశాలు, రేఖాంశాల ఆధారంగా) పక్కాగా కొలుస్తున్నట్లు వెల్లడించారు. తొలి విడతలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 70 గ్రామాలను ఎంపిక చేయగా, హుజురాబాద్ మండలంలో ఇది రెండో గ్రామసభ అని ఆయన తెలిపారు. ఒక్కో రోవర్ యంత్రం ద్వారా రోజుకు 25 నుంచి 30 ఎకరాల వరకు కొలతలు తీస్తామన్నారు. కాట్రపల్లి గ్రామంలోని 1,283 ఎకరాల విస్తీర్ణంలో ప్రస్తుతం 337 సర్వే నంబర్లు, 845 ఖాతాలు ఉన్నాయని.. రీసర్వే పూర్తయ్యేసరికి ఇవి సుమారు వెయ్యి కొత్త సర్వే నంబర్లుగా మారే అవకాశం ఉందని ఏడీ వివరించారు. ఈ ప్రక్రియలో మొదట గ్రామ సరిహద్దులను నిర్ణయించి, అనంతరం ప్రభుత్వ, శిఖం, గ్రామకంఠం



భూములను కొలుస్తామన్నారు. ఆ తర్వాతే రైతుల పట్టా భూముల సర్వే చేపడతామని, ఆ సమయంలో రైతులు పక్క పొలం వాళ్లను వెంట బెట్టుకొని వచ్చి సరిహద్దులు చూపించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. సర్వే అంతా పూర్తయిన తర్వాత ప్రతి భూయజమానికి ఆధార్ తరహాలో ప్రత్యేక ఖిభూధార్ కార్డుఖితో పాటు క్యూఆర్ కోడ్ ఉన్న ల్యాండ్ పార్సెల్ మ్యాప్ అందజేస్తామని అధికారులు తెలిపారు. దీని ద్వారా భవిష్యత్‌లో ఆక్రమణలకు తావుండదని, వ్యవసాయ రుణాలు, విత్తనాలు సులువుగా అందుతాయన్నారు. సర్వేలో ఏమైనా వ్యత్యాసాలు వస్తే 9(2) నోటీసు ద్వారా రైతులకు తెలియజేస్తామని, అభ్యంతరాలు ఉంటే 60 రోజుల్లోగా తెలుపుకోవచ్చని చెప్పారు. రైతులు తమ పాస్ పుస్తకం, ఆధార్, మొబైల్ నంబర్లను అధికారులకు అందించి అధికారులకు సహకరించాలని తహశీల్దార్ జక్కని నరేందర్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే వెంకటరత్నం, మండల సర్వేయర్ వంశీ, ఆరి లక్ష్మారెడ్డి, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులతో పాటు రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త

ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులను చైతన్యపరచాలి

డీఏఓ చత్రు నాయక్ సమీక్ష



జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

ప్రస్తుత తీవ్ర వర్షాభావం, ఎల్ నినో లాంటి ప్రతికూల వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో రైతులు నష్టపోకుండా వ్యవసాయ అధికారులు వారికి ఎప్పటికప్పుడు తగిన అవగాహన కల్పించాలని జిల్లా వ్యవసాయ అధికారి (డీఏఓ) చత్రు నాయక్ ఆదేశించారు. గురువారం హుజురాబాద్‌లోని ఏడీఏ కార్యాలయంలో ఏవోలు, వ్యవసాయ విస్తరణ అధికారులతో (ఏఈవో) ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు పూర్తి అందుబాటులో ఉండాలన్నారు. ముఖ్యంగా నీటి కొరత దృష్ట్యా వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు రైతులను ప్రోత్సహించాలని సూచించారు. గ్రామ స్థాయిలో ఖిఖేత్ బచావో అభియాన్ఖి కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించడంతో పాటు, ఫార్మర్ రిజిస్ట్రీ, డిజిటల్ పంట సర్వే ప్రక్రియలపై రైతులకు అవగాహన పెంచాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో హుజురాబాద్ ఏడీఏ జి. సునీత, ఏవో భూమిరెడ్డి, వివిధ మండలాలకు చెందిన ఏవోలు, ఏఈవోలు పాల్గొన్నారు.

ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న స్వీట్ హౌస్ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

పీ.డీ.ఎస్.యు రాష్ట్ర కోశాధికారి డిమాండ్..



.జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త:

స్వీట్ హౌస్ తయారీ కేంద్రాల్లో బురద అపరిశుభ్రంగా ఉంచుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న స్వీట్ హౌస్ లపై చర్యలు తీసుకోవాలని పిడిఎస్ యు తెలంగాణ రాష్ట్ర కోశాధికారి అంగడి కుమార్ డిమాండ్ చేశారు. గురువారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని స్వీట్ హౌస్ ను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జమ్మికుంట పట్టణ కేంద్రంలో స్వీట్ హౌస్ లో నిషేధిత కలర్స్ కలుపుతూ నాసిరకమైన ఆయిల్ వాడుతూ వాడిన ఆయిల్ ను మరల వాడుతూ ప్రజల ప్రాణాలను అనారోగ్యాలకు గురి చేస్తున్న స్వీటోస్ యజమానియాలపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆ స్వీట్ హౌస్ ఆగడాలకు బ్రేకులు వేసి, రంగురంగులతో స్వీట్ తయారు చేస్తూ వినియోగదారులను మోసం చేస్తున్న స్వీట్ యాజమాన్యంపై కఠినంగా చర్యలు తీసుకొని, ప్రజలు, యువత, పిల్లలు, వృద్దులు వాళ్ల ప్రాణాలతో చెలగాటమాడుతున్న రాజస్థాన్ కు చెందిన స్వీట్ హౌస్ లను పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట పలువురు నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు

ఓటు హక్కు పరిరక్షణకు ఐక్య ఉద్యమం

సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎర్రవల్లి ముత్యంరావు

ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశం



పెద్దపల్లి, ప్రభాతవార్త: ఓటర్ల జాబితాల నుంచి ప్రజల పేర్లను తొలగించే ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తన పదవికి రాజీనామా చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎర్రవల్లి ముత్యంరావు కోరారు. గురువారం పెద్దపల్లిలోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో సీఐటీయూ, ఎస్ ఎఫ్ ఐ, కేవీపీఎస్ , రైతు సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎర్రవల్లి ముత్యంరావు మాట్లాడుతూ, అక్టోబర్ 23న శుక్రవారం జిల్లా, మండల కేంద్రాల్లో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మలను దహనం చేసి నిరసన తెలపాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ పేరుతో ఓటు హక్కుకు భంగం కలిగించే చర్యలను వ్యతిరేకిస్తూ 2026 అక్టోబర్ 14న జాతీయ స్థాయిలో "పీపుల్ అగైనెస్ట్ ఎసఐఆర్" పేరుతో ఉమ్మడి ప్రజావేదిక ఏర్పాటైందని తెలిపారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను, ప్రజాస్వామ్య విలువలను కాపాడటంతో పాటు ప్రతి పౌరుడి ఓటు హక్కును పరిరక్షించేందుకు విస్తృత ప్రజా ఉద్యమాన్ని నిర్మించడమే ఈ వేదిక లక్ష్యమని వివరించారు. ఎసఐఆర్‌కు వ్యతిరేకంగా ఉద్యమించిన వారిపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు, మహిళలు, యువజనులు, విద్యార్థులు, ఆదివాసీలు, మైనారిటీలు, దళితులు, వికలాంగుల తరఫున పనిచేస్తున్న వివిధ సంఘాలు, ప్రజా ఉద్యమాల నెట్‌వర్క్‌లు ఈ వేదికలో భాగమయ్యాయని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం విభిన్న సంఘాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఉమ్మడి పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. జిల్లాల్లోని అన్ని కమిటీలు రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక, మహిళా, యువజన, విద్యార్థి, ఆదివాసీ, మైనారిటీ, దళిత సంఘాలు, ఇతర ప్రజాసంఘాలు, పౌర సమాజ సంస్థలతో సమన్వయం చేసుకొని అక్టోబర్ 23న జిల్లా, మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని సమావేశం నిర్ణయించింది. అవసరమైన ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో కూడా ఆందోళనలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ , సీఐటీయూ, ఎస్ ఎఫ్ ఐ, రైతు సంఘాల నాయకులు వేల్పుల కుమారస్వామి, కల్లెపల్లి అశోక్, జిల్లాల ప్రశాంత్, మోదుంపల్లి శ్రవణ్, పత్తి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పశుపోషకుల ఆర్థికాభివృద్ధికి పరిశ్రమలు ఏర్పాటు చేయాలి

కలెక్టరేట్‌తో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాల్లో వినతిపత్రాల అందజేత



పెద్దపల్లి, ప్రభాతవార్త: పశుపోషకులు, గొర్రెల కాపరుల ఆర్థికాభివృద్ధికి పెద్దపల్లి జిల్లాలో మీట్ ప్రాసెసింగ్, తోళ్ల ప్రాసెసింగ్ పరిశ్రమలను తక్షణమే ఏర్పాటు చేయాలని గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ మారం తిరుపతి యాదవ్, జిల్లా అధ్యక్షుడు సలేంద్ర రాములు యాదవ్ కోరారు. ఈ మేరకు వారి ఆధ్వర్యంలో గురువారం పెద్దవల్లి జిల్లా కలెక్టరేట్ ఏవోకు, పెద్దపల్లి ఆర్డీవో కార్యాలయంలో, ఎంఆరఓ కార్యాలయంలో, పశుసంవర్ధక శాఖ జిల్లా కార్యాలయంలో వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామ శివారులోని సర్వే నంబర్ 136లో సుమారు 12 ఎకరాల ప్రభుత్వ భూమి అందుబాటులో ఉన్నట్లు గుర్తించామని, సంబంధిత అధికారులు ఈ స్థలాన్ని పరిశీలించి పరిశ్రమల ఏర్పాటుకు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. గొర్రెలు, మేకల మాంసాన్ని పరిశుభ్రమైన, శాస్త్రీయ పద్ధతుల్లో ప్రాసెస్ చేయడం, నిల్వ చేయడం, ప్యాకేజింగ్, మార్కెటింగ్ నిర్వహించేందుకు ఆధునిక మీట్ ప్రాసెసింగ్ యూనిట్‌ను నెలకొల్పాలని కోరారు. అలాగే గొర్రెలు, మేకల చర్మాలను సేకరించి శాస్త్రీయంగా శుద్ధి చేయడంతో పాటు విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీకి తోళ్ల పరిశ్రమను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ప్రతిపాదిత స్థలానికి సమీపంలోని మిషన్ భగీరథ పంపింగ్ వ్యవస్థలో లీకేజీ నీటి లభ్యతను ఇంజనీరింగ్ అధికారులతో తనిఖీ చేయించి, ప్రజల తాగునీటి సరఫరాకు ఆటంకం కలగకుండా పరిశ్రమల అవసరాలకు వినియోగించు కునేందుకు అనుమతులు మంజూరు చేయాలని కోరారు. ఈ పరిశ్రమల ఏర్పాటుతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు గొర్రెలు, మేకల పెంపకందారులకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలు లభించి ఆర్థికంగా బలోపేతం అవుతారని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సామ తిరుపతి యాదవ్, గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం పెద్దపల్లి మండల అధ్యక్షుడు దాడి చంద్రమోళి యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి దాడి రవి యాదవ్, బొంపల్లి గ్రామ అధ్యక్షుడు దాడి లక్ష్మయ్య యాదవ్, తుర్కల మద్దికుంట గ్రామ అధ్యక్షుడు దాడి కనుమయ్య యాదవ్ పాల్గొన్నారు.

చిన్నకల్వల సహకార సంఘం పనితీరుకు ప్రశంసలు..

చిన్నకల్వల పీఏసీఎస్‌ను పరిశీలించిన డీసీసీబీ అధికారులు



సుల్తానాబాద్,ప్రభాత వార్త: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యకలాపాలు, రైతులకు అందిస్తున్న సేవలపై డీసీసీబీ అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా సహకార కేంద్ర బ్యాంకు కరీంనగర్ ఆధ్వర్యం లో ఆంధ్రప్రదేశ్ సహకార కేంద్ర బ్యాంకు (ఏపీసీఓబీ) అసిస్టెంట్ జనరల్ మేనేజర్, అధికారులు, సిబ్బంది చిన్నకల్వల సహకార సంఘాన్ని సందర్శించి, సంఘం పనితీరును పరిశీలించారు. ఈ సందర్భం గా సంఘం ద్వారా రైతులకు అందిస్తున్న పంట రుణాలు, దీర్ఘకాలిక రుణాలు, చిరు వ్యాపారులకు రుణాల పంపిణీ తీరును సమీక్షించారు. అలాగే ఎరువులు, పురుగుమందుల విక్రయాలు, గోదాముల నిర్వహణ, పెట్రోల్ పంపు కార్యకలా పాలను పరిశీలించారు. సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ వ్యాపారాలు, సేవలపై వివరాలు తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పీఏసీఎస్ డెవలప్‌మెంట్ రిసోర్స్ పర్సన్ సత్యనారాయణ, సింగిల్ విండో అధ్యక్షుడు గౌరవెల్లి మురళీధర్‌రావు, కార్యదర్శి వల్లకొండ రమేష్ సంఘం కార్యకలాపాలు, అభివృద్ధి వివరాలను అధికారులకు వివరించారు. డీసీసీబీ సహకారంతో భవిష్యత్తులో ఫంక్షన్ హాల్ నిర్మాణం చేపట్టడంతోపాటు బంగారు రుణాల పంపిణీని ప్రారంభించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సంఘం గౌరవ అధ్యక్షుడు గౌరవెల్లి మురళీధర్‌రావు తెలిపారు. రైతులకు, ఖాతాదారులకు మరిన్ని సేవలు అందించే దిశగా సంఘాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

పెద్దపల్లి వార్త



ఘనంగా శ్రీలక్ష్మీ ఎంటర్ ప్రైజెస్ ప్రారంభోత్సవం

ప్రారంభించిన ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణా రావు

పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి పట్టణంలోని వాసవి నగర్‌లో ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మీ ఎంటర్ ప్రైజెస్ ప్రారంభోత్సవం గురువారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్యతో పాటు పలువురున్నారు.



కనగర్తిలో పండుగ సాయన్న జయంతి వేడుకలు

ఓదెల,ప్రభాతవార్త: ఓదెల మండలంలోని కనగర్తి గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో పండుగ సాయన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముదిరాజ్ జాతికి చెందిన పండుగ సాయన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ జయంతి వేడుకలలో ముఖ్యఅతిథిగా సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు పిట్టల రవికుమార్ ముదిరాజు పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ముదిరాజ్ కుల సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని పండుగ సాయన్నకు ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమానికి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పిట్టల రవికుమార్‌తో పాటు స్థానిక నాయకులు చొప్పరి రాజయ్య, మచ్చా నరసింహారావు, పిట్టల రమేష్, యాదగిరి కిష్టయ్య, యాదగిరి స్వామి, దాసరి రాజు, కలవేల పోచమల్లు, రాయిళ్ల సారయ్య, పిట్టల సదయ్య, పెండెం కుమార్, మచ్చ నాగరాజ్, యాదగిరి నరేష్, పిట్టల తిరుపతి, పిట్టల కొమురయ్య, పిట్టల గట్టయ్య, మల్లేష్, దాసరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్ 26న మహా ధర్నా జయప్రదం చేయండి



జూలపల్లి,ప్రభాతవార్త: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గ సమస్యల పరిష్కరించాలని అక్టోబర్ 26న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని జూలపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో కాచాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో గురువారం రోజున పోస్టరు విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి జి. జ్యోతి మాట్లాడుతూ.... అంగన్వాడి, ఆషా వర్కర్లకు రెండో పిఆర్సి లో వేతనాలు పెంచాలని గ్రామపంచాయతీ కార్మికులను కూడా పిఆర్సి పరిధిలోకి తీసుకురావాలని, ప్రీ ప్రైమరీ విద్యను అంగన్వాడీ కేంద్రాల్లోని నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ,గ్రామపంచాయతీల్లో మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలనిడిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం 42000 నిర్ణయించాలని కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని తదితర డిమాండ్స్ తో జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఎల్‌నినో ప్రభావాన్ని జయించాలి

ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ముందస్తు కార్యాచరణ చేపట్టాలి

తాగునీటికి ప్రథమ ప్రాధాన్యత..

వచ్చే ఎనిమిది నెలల నీటి అవసరాలకు ఇప్పటి నుంచే ప్రణాళిక

యాసంగిలో వరి సాగును ప్రోత్సహించవద్దు..

ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను మళ్లించాలి

ప్రస్తుత ఖరీఫ్ పంటలను కాపాడేందుకు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలి

కూరగాయల సాగు పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలి

భగీరథ ద్వారా వచ్చే జూన్ వరకు తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వచ్చే ఎనిమిది నెలల నీటి అవసరాలకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం జగిత్యాల జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, దైవ కృపతో జగిత్యాల జిల్లాలో తక్కువ నష్టాలతో 2026 ఖరీఫ్ సీజన్‌ను పూర్తి చేసుకునే పరిస్థితి ఉందని, ఇతర జిల్లాలతో పోలిస్తే మన జిల్లాలో వర్షపాతం లోటు కూడా తక్కువగా ఉందని మంత్రి పేర్కొన్నారు. అయితే రానున్న ఎనిమిది నెలల్లో వర్షం పడకపోవచ్చనే పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, ప్రస్తుతం శ్రీరాంసాగర్ ప్రాజెక్టు (ఎస్ఆర్ఎస్పీ), చెరువులు, ఇతర నీటి వనరుల్లో అందుబాటులో ఉన్న నీటిని ప్రధానంగా తాగునీటి అవసరాల కోసం కాపాడుకోవాలని స్పష్టం చేశారు.దక్షిణ తెలంగాణలోని నల్గొండ, ఖమ్మం, మహబూబ్‌నగర్ వంటి జిల్లాల్లో పరిస్థితులు మరింత సమస్యాత్మకంగా ఉన్నాయని, జగిత్యాల జిల్లాలోనూ నీటి వినియోగంపై ఇప్పటి నుంచే అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రస్తుత ఖరీఫ్ పంటలను సాధ్యమైనంత వరకు కాపాడేందుకు మండల స్థాయి అధికారులు, వ్యవసాయ అధికారులు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశించారు. అవసరమైతే పొరుగు రైతుల బోర్ల నుంచి నీటిని అందించే అవకాశాలను పరిశీలించి, రైతుల మధ్య సమన్వయం కల్పించాలని తెలిపారు. రైతుల్లో ప్రభుత్వంపై నమ్మకం పెరిగేలా అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని, రైతులు ఎదుర్కొనే సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపాలని అన్నారు.యాసంగి పంటల ప్రణాళికను ప్రస్తుత నీటి లభ్యతకు అనుగుణంగా పూర్తిగా సమీక్షించాలని మంత్రి ఆదేశించారు. ఎస్ఆర్ఎస్పీ నుంచి యాసంగి పంటలకు నీరు విడుదల చేసే అవకాశం లేదని స్పష్టం చేస్తూ, బోరు నీరు అందుబాటులో ఉన్నా వరి సాగుకు వెళ్లవద్దని రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. నీటి కొరత ఏర్పడితే పంటలను చివరి వరకు కాపాడటం కష్టమవుతుందని, అందువల్ల తక్కువ నీటితో, తక్కువ కాలంలో చేతికొచ్చే ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకునేలా రైతులను ప్రోత్సహించాలని సూచించారు.ప్రతి మండలంలో అధికారులు రైతులతో సమావేశాలు నిర్వహించి, గ్రామాల వారీగా యాసంగి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని మంత్రి తెలిపారు. తాగునీరు, పశువుల నీటి అవసరాలకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, రాబోయే రోజుల్లో పెరిగే డిమాండ్‌కు అనుగుణంగా నీటి వనరులు, నీటి నిల్వలు, భూగర్భ జలాల పరిస్థితిని మండలాల వారీగా అంచనా వేసి ప్రణాళికలను సవరించాలని ఆదేశించారు.స్ప్రింక్లర్ల కోసం రైతుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు వివరాలతో నివేదిక సమర్పించాలని, ఈ అంశాన్ని ప్రభుత్వంతో పాటు సంబంధిత మంత్రితో చర్చించి అవసరమైన చర్యలు తీసుకునేలా చూస్తామని తెలిపారు. ప్రస్తుతం సాగులో ఉన్న పంటలను కాపాడేందుకు అవసరమైన చోట నీటి సరఫరాపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, ఆఖేపల్లి ఆయకట్టు రైతుల ప్రస్తుత పంటలను రక్షించేందుకు ఒకసారి నీటిని విడుదల చేసే అంశాన్ని పరిశీలించాలని అధికారులకు సూచించారు.ఉద్యాన పంటలు, కూరగాయల సాగును పెంచాలిఉద్యాన పంటల సాగును విస్తరించేందుకు రైతులను ప్రోత్సహించాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచించారు. కూరగాయలు, ఇతర ఉద్యాన పంటల సాగు ద్వారా రైతుల ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. కోతుల సమస్య ఉన్న ప్రాంతాల్లో సౌర విద్యుత్‌తో పనిచేసే ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకునే అవకాశాలపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. సౌర ఫెన్సింగ్‌కు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ అందిస్తున్న విషయాన్ని రైతులకు వివరించాలని సూచించారు. ఆయిల్‌పామ్, కూరగాయల సాగును కూడా ప్రోత్సహించాలని ఆదేశించారు.భూగర్భ జలాలను పెంపొందించేందుకు అవి బిజీ రాంజీ పథకం ద్వారా అవసరమైన నీటి సంరక్షణ పనులు చేపట్టాలని మంత్రి పేర్కొన్నారు. తాగునీటి సరఫరాపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని, గ్రామాల్లో చిన్న సమస్య తలెత్తినా వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. క్షేత్రస్థాయి సమస్యలను ఆలస్యం లేకుండా పరిష్కరించి ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా చూడాలని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ, వ్యవసాయ, ఉద్యాన అధికారులు సమన్వయంతో పనిచేసి కూరగాయల సాగు విస్తీర్ణాన్ని పెంచాలని సూచించారు. గత ఆరు నెలల్లో పొరుగు జిల్లాల్లో కూరగాయల సాగు విస్తీర్ణం పెరిగిందని, అదే విధంగా జగిత్యాల జిల్లాలోనూ సాగు పెరిగేలా లక్ష్యాలను సవరించి కార్యాచరణ రూపొందించాలన్నారు. జిల్లాలో సుమారు 14 లక్షల జనాభాకు ప్రస్తుత కూరగాయల సాగు సరిపోవడం లేదని, సాగు విస్తీర్ణం పెరగడం వల్ల రైతుల ఆదాయం కూడా మెరుగుపడుతుందని తెలిపారు.భూగర్భ జలాల పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారే అవకాశం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. గత పదేళ్ల గణాంకాల ప్రకారం నవంబర్‌లో సాధారణంగా 0.5 మీటర్ల మేర భూగర్భ జలమట్టం తగ్గుతుండగా, ఈ ఏడాది సుమారు 2.5 మీటర్ల మేర తగ్గే ప్రమాదం ఉందన్నారు. గత ఏడాదితో పోలిస్తే ప్రస్తుతం సుమారు 5 మీటర్ల మేర తగ్గుదల నమోదైనట్లు తెలిపారు. వచ్చే వేసవిలో భూగర్భ జలాల లభ్యత మరింత కష్టతరమయ్యే అవకాశం ఉందని, 10 మీటర్లకు మించి లోతుకు పడిపోయిన ప్రాంతాలను తీవ్ర పరిస్థితిగా పరిగణించి ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. కోడిమ్యాల మండలంలో ఇప్పటికే భూగర్భ జలమట్టం 10 మీటర్లకు మించి పడిపోయినందున అక్కడ ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.మిషన్ భగీరథ ద్వారా వచ్చే జూన్ వరకు ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రణాళిక సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మోటార్లకు క్రమం తప్పకుండా మరమ్మతులు చేయాలని, అవసరమైన విడిభాగాలను ముందుగానే అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. అన్ని నీటి శుద్ధి కేంద్రాలు పూర్తి సామర్థంతో పనిచేసేలా చర్యలు తీసుకుని, ప్రజలకు నాణ్యమైన తాగునీటిని నిరంతరం సరఫరా చేయాలని సూచించారు.జిల్లాలో సాధారణ వర్షపాతంతో పోలిస్తే 11 శాతం లోటు నమోదైందని, గత ఏడాదితో పోలిస్తే 16 శాతం తగ్గిందని కలెక్టర్ వివరించారు. అక్టోబర్ నెల సాధారణ వర్షపాతం 63.8 మిల్లీమీటర్లు కాగా, అక్టోబర్ 22 నాటికి 20 మండలాల్లో వర్షపాతం నమోదు కాలేదన్నారు. వెల్గటూర్ మండలంలో సాధారణం కంటే 27 శాతం అధిక వర్షపాతం నమోదవగా, 12 మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. గొల్లపల్లి మండలంలో 28 శాతం, ఇబ్రహీంపట్నంలో 26 శాతం, భీమారంలో 26 శాతం, జగిత్యాలలో 21 శాతం, కోరుట్లలో 21 శాతం, మెట్‌పల్లిలో 21 శాతం, కథలాపూర్‌లో 20 శాతం వర్షపాతం లోటు నమోదైంది. మొత్తం ఏడు మండలాల్లో వర్షపాతం లోటు ఉన్నందున పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.జిల్లాలో మొత్తం 4,20,908 ఎకరాల్లో పంటలు సాగు కాగా, అందులో వరి 3,02,860 ఎకరాల్లో సాగైంది. వరి పంట ప్రస్తుతం పొట్ట దశలో ఉన్నందున దిగుబడి తగ్గకుండా పంటల పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. సుమారు 3,107 ఎకరాల్లో నీటి ఒత్తిడి, 40 ఎకరాల్లో పంట వాడిపోవడం, 97 ఎకరాల్లో పంట పూర్తిగా ఎండిపోవడం నమోదైందని వివరించారు. నీటి ఒత్తిడికి గురైన విస్తీర్ణం మొత్తం సాగు విస్తీర్ణంలో 0.8 శాతంగా ఉందన్నారు.మధ్యస్థ కరువు పరిస్థితుల నేపథ్యంలో జగిత్యాల రూరల్‌లో 37 శాతం, జగిత్యాల మండలంలో 34 శాతం, కోడిమ్యాలలో 41 శాతం దిగుబడి తగ్గే అవకాశం ఉందని అంచనా వేసినట్లు తెలిపారు. ధర్మపురి మండలంలో 1,352 ఎకరాలు, కోడిమ్యాలలో 1,130 ఎకరాలు, కథలాపూర్‌లో 411 ఎకరాలు, మల్లాపూర్‌లో 110 ఎకరాల్లో పంటలు నీటి ఒత్తిడికి గురయ్యాయని వివరించారు. మొక్కజొన్న కోతలు కొనసాగుతున్నాయని, పత్తిలో మొదటి విడత ఏరడం, కంది పంటలో పూత దశ కొనసాగుతున్నందున క్షేత్రస్థాయి పరిశీలనల ఆధారంగా రైతులకు సూచనలు ఇవ్వాలని తెలిపారు.ఉద్యాన పంటలు, సూక్ష్మ సేద్యం పై ప్రత్యేక దృష్టిజిల్లాలో 37,517 ఎకరాల్లో పండ్ల తోటలు ఉండగా, అదనంగా 86 ఎకరాల్లో పూల సాగు ఉందని కలెక్టర్ వివరించారు. పసుపు 10,200 ఎకరాల్లో సాగవుతుండగా, కోతలు 2027 ఫిబ్రవరి–మార్చి నాటికి పూర్తయ్యే అవకాశం ఉందన్నారు. ఆయిల్‌పామ్ సాగులో 2,229 మంది రైతులు 5,448 ఎకరాల్లో సాగు చేస్తున్నారని తెలిపారు. మల్లాపూర్‌లో 588.75 ఎకరాలు, మేడిపల్లిలో 537.10 ఎకరాలు, రాయికల్‌లో 512.65 ఎకరాలు, జగిత్యాల రూరల్‌లో 453.35 ఎకరాలు, గొల్లపల్లిలో 399.93 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగవుతోందన్నారు.జిల్లాలో కూరగాయల సాగు 632 ఎకరాల్లో ఉందని, అందులో టమాటా, బెండ, వంకాయ వంటి కూరగాయలు 431 ఎకరాల్లో సాగవుతున్నాయని తెలిపారు. తెలంగాణ సూక్ష్మ సేద్య పథకం కింద డ్రిప్ ఇరిగేషన్‌కు రూ.626.73 లక్షల లక్ష్యంతో 2,657 ఎకరాలను నిర్దేశించగా, రూ.367.13 లక్షల విలువైన పనులు 840.8 ఎకరాల్లో పూర్తయ్యాయని, ఆర్థిక లక్ష్యంలో 58.6 శాతం సాధించినట్లు వివరించారు. స్ప్రింక్లర్లకు రూ.14.37 లక్షల లక్ష్యంతో 80 యూనిట్లు నిర్దేశించగా, రూ.3.26 లక్షల విలువైన 16 యూనిట్లు మాత్రమే పూర్తయ్యాయని, ఇది 22.7 శాతంగా ఉందన్నారు.2026–27 యాసంగిలో కూరగాయల సాగును గత ఏడాది 263 ఎకరాల నుంచి 563 ఎకరాలకు, ఆయిల్‌పామ్ సాగును 152 ఎకరాల నుంచి 1,019 ఎకరాలకు పెంచాలని ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. మొత్తం ఉద్యాన పంటల సాగు విస్తీర్ణాన్ని సుమారు 4.2 రెట్లు పెంచే లక్ష్యంతో పనిచేయాలని, నీటిని ఆదా చేసే డ్రిప్, స్ప్రింక్లర్ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.పశువులకు మేత, నీటి సదుపాయాలుజిల్లాలో 2.49 లక్షల పశు యూనిట్లు ఉన్నాయని, 180 రోజుల అవసరాలకు 2.242 లక్షల మెట్రిక్ టన్నుల పశుగ్రాసం అవసరమవుతుందని కలెక్టర్ వివరించారు. ప్రస్తుతం 3.821 లక్షల మెట్రిక్ టన్నుల పశుగ్రాసం అందుబాటులో ఉండటంతో 1.579 లక్షల మెట్రిక్ టన్నుల మిగులు ఉందన్నారు. పశువుల నీటి తొట్లు 455 ఉండగా, 250 మాత్రమే పనిచేస్తున్నాయని, 205 తొట్లకు మరమ్మతులు అవసరమని తెలిపారు. అదనంగా 105 కొత్త నీటి తొట్లు ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు.పాడైపోయిన నీటి తొట్లకు మరమ్మతులు చేపట్టడంతో పాటు అవసరమైన చోట కొత్తవి నిర్మించాలని, పశుగ్రాస విత్తనాలు అందుబాటులో ఉంచాలని, సబ్సిడీపై చాఫ్ కట్టర్లు అందించాలని సూచించారు. గర్భిణీ పశువులకు రోజుకు ఒక కిలో దాణా అందించడం, పశువుల బీమా కల్పించడం వంటి చర్యలు చేపట్టాలని తెలిపారు.

చొప్పదండి వార్త





మల్యాల ఎస్ఐ సందీప్‌ని సన్మానించిన ఉద్యమ విద్యార్థి నాయకులు

మల్యాల, ప్రభాతవార్త: మల్యాల మండలంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలతో పాటు, బతుకమ్మ దసరా పండుగ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా యువతను నిరంతరం ప్రోత్సహిస్తూ, ఎప్పటికప్పుడు పోలీసు బందోబస్తు తో పండుగలను ప్రశాంత వాతావరణంలో విజయవంతంకు కృషి చేసిన మల్యాల ఎస్ఐ ఎస్, సందీప్, పోలీసు సిబ్బందిని అభినందిస్తూ గురువారం మల్యాల తెలంగాణ ఉద్యమ విద్యార్థి సంఘం నాయకులు సన్మానించారు, కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ విద్యార్థి నాయకులు మల్యాల రమేష్, మల్యాల వార్డు సభ్యులు మల్యాల గణేష్, కట్కూరి కావేరి, అరుణ్, అంబేద్కర్ యూత్ సభ్యులు గుడిసె అలంకార్, మునుగురి రంజిత్, మల్యాల ప్రనేష్, మ్యాక రూపేష్, పూడూరి చందు, గుడిసె సురేష్ తదితరులు పాల్గొన్నారు,

మండలంలో ప్రజారోగ్యంపై ఎల్‌సిడీసి సర్వే

మల్యాల, ప్రభాతవార్త: మల్యాల మండలంలో ప్రజారోగ్యంపై గురువారం నుండి వచ్చే నవంబర్ 4 వరకు ప్రత్యేకించి ఎల్ సి డీ సి సర్వే కార్యక్రమం ప్రారంభమైనట్లు మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి తెలిపారు, ఈ సందర్భంగా ప్రజల ఆరోగ్య పరిస్థితి, జీవనశైలి ఎదుర్కొంటున్న వ్యాధులు, ప్రమాదకర కారకాలు, ఆరోగ్య సేవల అవసరాలు తదితర సమగ్ర సమాచారం సేకరణ నమోదు చేపట్టడం జరుగుతుందన్నారు, సర్వే లో భాగంగా వైద్య ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి కుటుంబ ఆరోగ్య సమస్యలు వివరాలను నమోదు చేస్తారని, ఈ సర్వేకు ప్రజల సహకరించాలని కోరారు,

పోతారంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

మల్యాల, ప్రభాతవార్త: మల్యాల మండలంలోని పోతారంలో గురువారం రాత్రి సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి, దసరా వేడుకల అనంతరం బతుకమ్మ పండుగ నిర్వహించడం ఇక్కడ ఆనవాయితీగా కొనసాగుతోంది, ఈ సందర్భంగా వివిధ ప్రాంతాలలో ఉంటున్న గ్రామానికి చెందిన పలు కుటుంబాలు బతుకమ్మ పండగకు వచ్చి బతుకమ్మ వేడుకలను వైభవంగా జరుపుకున్నారు, తంగేడు పూలతో పాటు పలు రకాల పూల అలంకారనతో బతుకమ్మలను పేర్చి సాంప్రదాయ రీతిలో ఆటపాటలతో వేడుకలను వైభవంగా నిర్వహించారు, ఇదిలా ఉండగా పోతారంలో దసరా అనంతరం జరిగే బతుకమ్మ ఉత్సవాలను తిలకించేందుకు చుట్టుపక్కల నుండి కూడా భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చి వేడుకల్లో పాల్గొన్నారు,



ఘనంగా కొమరం భీం జయంతి వేడుకలు

చందుర్తి / ప్రభాతవార్త

ఆదివాసి హక్కుల పోరాట వీరుడు. తెలంగాణ ఆత్మగౌరవ పతాక. స్వాతంత్ర సమరయోధుడు నిజాం కాలంలో గిరిజనులపై ఆదివాసులపై జరిగిన అన్యాయాలకు అటవీ హక్కుల విధ్వంసానికి వ్యతిరేకంగా పోరాడిన యోధుడు జెల్ జంగల్ జమీన్ కోసం తన ప్రాణాన్ని ఆదివాసి సమాజం కోసం పణంగా పెట్టిన కొమురం భీం 125వ జయంతిని చందుర్తి మండలం సనుగుల గ్రామంలో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు. హైకోర్టు న్యాయవాది ఈడుగు రజనీకాంత్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. మహనీయుల ఆశయ సాధన సమితి ఘనంగా నివాళులర్పించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్రాన్ని. దేశాన్ని పాలిస్తున్న పాలకులు కనీసం రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులను కూడా కాలరాస్తుందని.ఆదివాసి సమాజానికి కనీస మౌలిక సదుపాయాలు



కల్పించకుండా జల్ జంగల్ జమీన్ పై అధికారం ఇవ్వకుండా బడాబడా కార్పొరేటు మాఫియాకు అప్పగిస్తూ 1/70 యాక్ట్ ను, పేసా యాక్టును తుంగలో తొక్కుతోందన్నారు. ఆదివాసుల స్వయంపాలనకు ఆత్మగౌరానికి ఉపాధికి ఈ దేశ పాలకులు కట్టుబడి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఆర్ వి అధ్యక్షులు బుర్ల రవీందర్ యాదవ్, హైమత్ పాషా, యాస అంజయ్య,గంట చిరంజీవి, ఈడుగు తారకేశ్వర్, బుర్ల కొమురయ్య, జలీల్, జమాల్, మని, శేఖర్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

భీమన్న సేవలో ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జయసూర్య

.వేములవాడ ప్రభాతవార్త:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామివారిని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు గౌరవ న్యాయమూర్తి శ్రీ జస్టిస్ నినాల జయసూర్య గురువారం దర్శించుకున్నారు.ఆలయానికి చేరుకున్న న్యాయమూర్తికి అర్చకులు, వేద పండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. గర్భాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం ఆలయ మండపంలో దేవస్థానం ఈఈఓ ప్రతాప నవీన్ శేషవస్త్రం కప్పి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి, వేములవాడ జూనియర్ సివిల్ జడ్జి ఎఫ్ఏసీ కుమారి గడ్డం మేఘన, వేములవాడ పట్టణ సీఐ వీర



ప్రతాప్, ఆలయ ఏఈఓ జయకుమారి, ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, ఉద్యోగులు, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

పీల్డ్ అస్టెంట్ ను ఆదుకోండి

ఆపన్న హస్తం కోసం కుటుంబసభ్యుల ఎదిరిచూపు.

ప్రభాత వార్త కోనరావుపేట

గ్రామసంలోని వందల మందికి ఉపాధి ఇచ్చి ఆర్థికంగా ఆ కుటుంబాలను భలపరచిన ఉపాధి హామీ పీల్డ్ అసిస్టెంట్ ఆరోగ్యానికి ఆర్థిక సహకారం చేయాండని, కుటంబ సభ్యులు ఆర్థిక సహకారం కోసం ఎదిరి చూస్తున్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కనగర్తి గ్రామంలో సుమారు 10 సంవత్సరాలుగా పేదలకు కేంద్రప్రభుత్వం నడిపిస్తున్న ఉపాధి హామీ శాఖలో వందల మందికి పని చూపించి వారిని ఉపాధి కల్పన ద్వారా ఆర్థికంగా భలపరచిన పీల్డ్ అసిస్టెంట్ స్వప్న అనారోగ్యం పాలైయ్యాక 4 లక్షల వరకు అప్పు చేసి అస్పత్రిలో వైద్యం చేయించిన గత 2 నెలలుగా స్వప్న మంచానికే పరిమితమైనది.ఇంకా



మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వం, దాతల నుండి ఆర్థిక సహాయం కోసం కుటుంబ సభ్యులు ఎదురుచూస్తున్నారు. పులి స్వప్నకి భర్త రాజు ఇద్దరు కూతుర్లు నక్షత్ర శివాత్మిక ఉన్నారు.కొన్ని ఆరోగ్య సమస్యల కారణంగా ఆమెకు గర్భసంచి ఆపరేషన్ చేశారు. ఆపరేషన్ తర్వాత 15 రోజులు బాగానే ఉన్నప్పటికీ, గత 3 నెలలుగా ఆమె పూర్తిగా మంచానికే పరిమితమయ్యారు .ప్రస్తుతం కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉంది. చిన్న పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, దయచేసి మీ అందరి వంతుగా వీలైనంత ఆర్థిక సహాయం ఫోన్ పే నంబర్ 8978398425 అందించి మానవత్వాన్ని చాటుకోవాలని గ్రామస్థులు కోరుచున్నాము.

దుర్గామాత శోభయాత్ర వేడుకల్లో ఘర్షణ

చందుర్తి: ప్రభాతవార్త

చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో దుర్గామాత శోభాయాత్ర వేడుకల్లో గురువారం తెల్లవారుజామున ఘర్షణ జరిగింది. గ్రామంలో పల్లె మీద. కచ్చిర్ వద్ద వేర్వేరుగా దుర్గామాతలను ప్రతిష్టించారు. దుర్గామాత ల శోభయాత్ర బుధవారం రాత్రి ప్రారంభించారు. గ్రామపంచాయతీ వద్ద అర్ధరాత్రి దాటిన తర్వాత రెండు విగ్రహాలు ఒకే చోటికి చేరుకోగా రెండు వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. యువకులు ఒకరిపై ఒకరు చెయ్యి చేసుకుని దాడికి పాల్పడ్డారు. గత సంవత్సరం కూడా దుర్గామాత శోభాయాత్రలో ఘర్షణ చోటుచేసుకుంది. ఇరువర్గాలు ఘర్షణ పడడంతో గ్రామస్తులు 100 ఫోన్ చేయగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఇరు వర్గాలను సముదాయించారు.

ప్రజల భద్రతే లక్ష్యంగా పోలీసుల సేవలు

పండుగలు ప్రశాంతంగా జరిగేలా ఎస్ఐ ఉపేంద్రాచారి పర్యవేక్ష

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

పోలీసు అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రజల భద్రత,శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా ఇల్లంతకుంట మండల ఎస్ఐ ఉపేంద్రాచారి,పోలీసు సిబ్బంది విశేష సేవలందిస్తున్నారు.మండలంలోని 35 గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తున్నారు.గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు సిబ్బంది పర్యవేక్షణ చేపడుతున్నారు.ప్రజలకు రక్షణ కల్పించడంతో పాటు సమస్యలపై స్పందిస్తూ విధులు నిర్వహిస్తున్నారు.ప్రజలు ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకునేలా ప్రత్యేక చర్యలుతీసుకుంటున్నారు.ఇటీవలవినాయక చవితి,దసరా,దుర్గామాత నిమజ్జనంవంటిపండుగల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.నిమజ్జన కార్యక్రమాల సమయంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా,ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు.గ్రామాల్లో పర్యటిస్తూ పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు.పండుగల సమయంలో విధి నిర్వహణకు ప్రాధాన్యమిస్తూ ప్రజల భద్రత కోసం పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించారు.కుటుంబాలకు దూరంగా ఉన్నప్పటికీ విధినిర్వహణలో భాగంగా ప్రజల మధ్య ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేశారు.ప్రజల సహకారంతోనే శాంతి భద్రతలు పోలీసుల సేవలు కేవలం పండుగలకే పరిమితం కాకుండా నిత్యం ప్రజలకు భరోసా



కల్పించేలా కొనసాగుతున్నాయి.గ్రామాల్లో శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు ఎస్ఐ ఉపేంద్రాచారి నేతృత్వంలో సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహిస్తున్నారు.ప్రజలు కూడా పోలీసులకు సహకరిస్తూ చట్టాలను గౌరవించాలని,శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రజల రక్షణ కోసం అంకితభావంతో పనిచేయడమే వారికి అందించే నిజమైన నివాళి.ప్రజల ప్రశాంత జీవనానికి భరోసా కల్పిస్తూ ఇల్లంతకుంట పోలీసులు నిర్వహిస్తున్న సేవలు అభినందనీయమని పలువురు పేర్కొంటున్నారు.

వేములవాడ వార్త

స్వచ్ఛతే లక్ష్యం

పచ్చదనమే మన భవిష్యత్తు



బోయిన్ పల్లి ప్రభాత వార్త

స్తంభంపల్లి గ్రామంలో అమృత్ సరోవర్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ హైస్కూల్ ఆవరణలో శుభ్రత కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ఆవరణలో ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించి పరిసరాలను పరిశుభ్రం చేశారు. అలాగే పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా నీటిని పొదుపుగా వినియోగించాలని, జల వనరులను సంరక్షించాలని ప్రతిజ్ఞ చేశారు. నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు నీటి కొరత లేకుండా చూడటానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ కార్యక్రమం ద్వారా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోగ్రామ సర్పంచ్ బొంగాని అశోక్ గౌడ్ పంచాయతీ కార్యదర్శి మోనివార్డు సభ్యులు చంద్రగిరి వెంకటేష్అంగన్వాడీ టీచర్ భాగ్యలక్ష్మి ప్రేమ్ లపులి శేఖర్ గౌడ్తదితరులు పాల్గొన్నారు.

వరి పంట పాలాల పరిశీలన పరిశీలించిన



మండల వ్యవసాయ అధికారి ప్రణీత రెడ్డి

బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండలం లోని అనంతపల్లి గ్రామంలో రైతు కంకణాల హనుమంత రెడ్డి వ్యవసాయ వరి పొలాన్ని మండల వ్యవసాయ అధికారి ప్రణీత రెడ్డి పరిశీలించారు. వరి కోత దశలో పురుగును సాధారణంగా ఆర్మీ వారము కట్ వార్మని పిలుస్తారని ఇవి రాత్రి వేళల్లో పైకి పాకి గింజలతో నిండిన వారి కంకులను మొద్దుల వద్ద కత్తిరిస్తాయి దీనివల్ల కంకులో నేలపాలై పూతకు వచ్చే సమయంలో దిగుబడి నష్టం జరుగుతుందని తెలిపారు. జరగకుండా ఉండాలంటే సరైన విధంగా మందులు పిచికారి చేసి చల్లాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ, తదితరులు పాల్గొన్నారు.

కొమురం భీమ్ స్ఫూర్తితో యువత ముందుకు వెళ్లాలి



యువజన సంఘాల జిల్లా

అధ్యక్షులు అమిరి శెట్టి భూమిరెడ్డి

బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండలం లో యువజన సంఘాల జిల్లా అధ్యక్షులు అమిరి శెట్టి భూమిరెడ్డి మాట్లాడుతూ గిరిజన వాసులకు ఆరాధ్య దైవం అయిన కొమరం భీమ్ ఎన్నో పోరాటాలు చేసిన మహోన్నత నాయకుడు అని అన్నారు. ఆయనను పూర్తిగా నేటితరం యువత తీసుకుని తమ లక్ష్యాల సాధన కోసం పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు

మంథని రూరల్ ప్రభాతవార్త:

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు గురువారం రాజా గృహలో కొమురంభీం జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.అదేవిదంగా మంథని మాజీఏమ్మెల్యే గులకోట శ్రీరాములు వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పులా మాల వేసి ఘనంగా నిర్వహించారు . మంథని వ్యవసాయ మార్కెట్ యార్డులో మాజీ ఎమ్మెల్సీ,గీట్ల జనార్దన్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పులా మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఏగోళం శంకర్ గౌడ్ మాట్లాడుతూ మంథని మాజీ ఏమ్మెల్యే పుట్ట మధుకర్ మంథని లో మహనీయుల విగ్రహాలు పెట్టి మంథని సమాజానికి వారి చరిత్ర ప్రజలకు తెలియ జేసారు. అంతే కాకుండా పుట్ట మధుకర్ ఎంతో గొప్పవారని మంథని అభివృద్ధి కోసం ఎంతో ప్రతిపాదించే వారని సేవా భావం కలిగిన మంచి మనసున్న మనిషి అని రైతుల అభివృద్ధి కోసం, మంథని ప్రాంత అభివృద్ధి కోసం చేసిన సేవలు



కొనియాడారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కనవేన శ్రీనివాస్, పుప్పాల తిరుపతి,మండల ప్రధాన కార్యదర్శి వేముల లక్ష్మ య్య.జంజెర్ల శేఖర్ తో పాటు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చలో హైదరాబాద్ ధర్నా ను విజయవంతం చేయండి

సిఐటియు ఆర్ జి త్రీ కార్యదర్శి కొమురయ్య

రామగిరి ప్రభాతవార్త

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ర్మిక ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగాఈ నెల 25,26 తేదీలలో హైదరాబాదు ఇందిరా పార్క్ లో జరుగు మల్టీబుల్ ధర్నాను విజయవంతం చేయాలని సిఐటియు ఆర్ జి త్రి కార్యదర్శి దొమ్మటి కొమురయ్య పిలుపునిచ్చారు. గురువారం రామగుండం ఆర్ జి త్రి ఏరియా లోని ఓసి టు లో సిఐటియు ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ వాల్ పోస్టర్స్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మికులను కట్టు బానిసలుగా మార్చే నాల్గు లేబర్ కోడ్స్ వెనిక్కి తీసుకోవాలని,లాభసాటి ప్రభుత్వరంగ సంస్థలు అమ్మకాలు ఆపాలనికనీస వేతనాలు అమలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం హామీలన్నీ అమలు చేయాలని తదితర డిమాండ్ల తో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ



కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు జరిగే ఈ ధర్నాలో అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.వెంకటఈశ్వర్లు ,బి.రాయమల్లు, ఆర్.శ్రీనివాస్ ,కిష్టయ్య ,సునీల్, కుమార్, మహేష్, శ్రీనివాస్, రవీందర్, సత్యనారాయణ,రాజమొగిలి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి

!!విబిజి రామ్ జి సమీక్షలో ఎంపీడీఓ బద్రి శైలజ రాణి

రామగిరి ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని రామగిరి మండల ఎంపీడీవో బద్రి శైలజ రాణి అన్నారు. గురువారం వి బి జి రామ్ జి పై మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే వేసవికాలంలో ఎల్ నినో ప్రభావం ఎక్కువగా ఉంటుందని కాబట్టి ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వాడుకొని వాడుకున్న నీటిని ఇంకుడు గుంతలలోకి వెళ్లేటప్పుడు చూడాలని ఆమె అన్నారు. అదేవిధంగా రాబోయే కరువును ముందే పసిగట్టి జాగ్రత్తగా ఉండాలని ఇంటి స్థలాల పక్కనే కాకుండా వ్యవసాయ భూములలో కూడా ఫాం పాండ్స్ నిర్మించుకొని ఆ నీటిలో చేపలు అదేవిధంగా ఫాం పాండ్స్ చుట్టూ కూరగాయలు అంతర్ పంటలు కూడా వేసుకోవచ్చని ఆమె సూచించారు. అలాగే విబిజి రామ్ జి లో పని కావలనీ జాబ్ కార్డులు



ఉన్నవారికి 125 రోజులు పని కల్పిస్తామని కాబట్టి మండల రైతులు, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని రాబోయే కరువును ముందే పసిగట్టి ఎల్ నినో ప్రభావం పడకుండా చూసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఈసి వి మోనిక, టిఏలు సుప్రియ, అఖిల, కంప్యూటర్ ఆపరేటర్ సత్యం, ఫీల్డ్ అసిస్టెంట్లు కన్నూరి రాజయ్య, పేరవేన కొమరయ్య, ముప్పిడి నాగేష్, ఎంజాల సతీష్, సందేవేన జ్యోతి, తోపాటు మేట్స్ తదితరులు పాల్గొన్నారు.

జనార్దన్ రెడ్డి సేవలు మరువలేనివి

రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు సురేందర్ రెడ్డి

మంథని రూరల్ ప్రభాతవార్త:

మాజీ ఎమ్మెల్సీ గీట్ల జనార్దన్ రెడ్డి సేవలు మర్చిపోలేనివని ఆయన చూపిన మార్గంలో నడవాలని మంథని రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడుముస్కుల సురేందర్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన వర్ధంతి సందర్భంగా స్థానిక మార్కెట్ కమిటీ ఆవరణలో ఉన్న జనార్దన్ రెడ్డి విగ్రహానికి రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాలులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనార్దన్ రెడ్డి ఈ ప్రాంతానికి ఎంతో సేవ చేశారని అదే విధంగా ఆయన చేసిన సేవలను ప్రతి ఒక్కరు గుర్తు చేసుకోవాలని అన్నారు. సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం గిట్ల జనార్ధన్ రెడ్డి వర్ధంతులను నిర్వహిస్తామని తెలిపారు.



ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు ఎమ్మెస్ రెడ్డి ప్రధాన కార్యదర్శి ఎలుకూరి సత్యనారాయణ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమా సురేష్ రెడ్డి, నాగారం సర్పంచ్ బెల్లంకొండ శ్రీదేవి, పెంద్లి ప్రభాకర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మురళీధర్ రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

భాద్యతలు స్వీకరించిన నూతన ఎంపిడిఓ

.వీణవంక, ప్రభాత వార్త

:వీణవంక మండల నూతన మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బుధవారం ఎల్.వెంకటేశ్వర రెడ్డి భాద్యతలు స్వీకరించాడు. ఇక్కడ పనిచేసిన అధికారి పదవి విరమణ పొందారు.అనంతరం శంకరపట్నం ఎంపీ ఓ కె.ప్రభాకర్ కు నేటి వరకు ఎంపిడిఓ భాద్యతలు స్వీకరించాడు .ఎట్టకేలకు



జిల్లా అధికారి వెంకటేశ్వర రెడ్డి కి వీణవంక మండల ఎంపిడిఓ గా ఉత్తర్వులు అందజేయగా ,భాద్యతలు స్వీకరించాడు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన శక్తి వంచన లేకుండా మండలాభివృద్ధికి కృషిచేస్తానని పేర్కొన్నాడు.

మంథని వార్త

రెజ్లింగ్ లో బంగారు పతకం సాధించిన విద్యార్థినికి సన్మానం

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని మండలం భట్టుపల్లి గ్రామానికి చెందిన బందెల కీర్తి రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీల్లో బంగారు పతకం సాధించినందుకు గురువారం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. రామగుండంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కీర్తి, ఇటీవల ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నిర్వహించిన పోటీల్లో అర్హత సాధించి, ఈ నెల 11 నుండి 13 వరకు హైదరాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి బంగారు పతకం కైవసం చేసుకుంది. అలాగే అదే గ్రామానికి చెందిన బందెల కౌశిక్ ఐఐటీలో సీటు సాధించడంతో గ్రామస్తులు ఇద్దరినీ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయక్ పోడ్ జిల్లా అధ్యక్షుడు కొలకాని సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి మేకల సమ్మయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలం మల్లేష్, గ్రామ ఉప సర్పంచ్ బందెల కిష్టయ్య, వార్డు సభ్యులు కొలకాని భూమయ్య, మెడగొని సంతోష్, అయినాల రాజశేఖర్, కొలకాని మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాలు ధ్వంసం చేసిన గుర్తుతెలియని వ్యక్తులు

పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన రైతులు

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండలంలోని వెలగల్పహాడ్ లో గత నాలుగు రోజుల క్రితం 11 కెవి, 6 విద్యుత్ స్తంభాలు గుర్తుతెలియని వ్యక్తుల చేతులలో ధ్వంసం అయ్యాయి. ఎన్పీడీసీఎల్ అధికారులు, రైతులు తెలిపిన వివరాల ప్రకారం ధ్వంసం అయినా విద్యుత్ స్తంభాలను సోమవారం స్థానిక రైతులు గమనించి ఎన్పీడీసీఎల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఎన్పీడీసీఎల్ అధికారులు అలాగే రైతులు, రామగిరి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. రామగిరి ఎస్సై తాడవేనా శ్రీనివాస్ ఫిర్యాదు తీసుకొని ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ స్తంభాల ధ్వంసం వెనక రాత్రి వచ్చే వేటగాళ్ల పనా లేక మరెవరి కుట్రైన ఉందా తెలియాల్సి ఉంది. అలాగే సమస్యను వీలైనంత తొందరగా పరిష్కరించి విద్యుత్తును పునరుద్ధరించాలని రైతులు కోరారు.

మార్కెట్ కమిటీ చైర్మన్ ను పరామర్శించిన శీను బాబు

రామగిరి ప్రభాతవార్త



కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజును మరియు వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శీను బాబు గురువారం పరామర్శించారు. వైనాల రాజు తండ్రి వైనాల సాంబయ్య మృతిచెందగా సాంబయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సాంబయ్య కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. సాంబయ్య ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ అన్వర్, మంథని మున్సిపల్ వైస్ చైర్మన్ మూసుకుల సహేందర్ రెడ్డి గాండ్ల మోహన్, రాజు రెబల్, గడప కృష్ణమూర్తి, మల్యాల తిరుపతి, తీగల రాజయ్య గౌడ్, కటకం రవీందర్, కటకం నారాయణ, సయ్యద్ ఇక్బాల్, లల్లు, తదితరులు పాల్గొన్నారు.అలాగే పెద్దపల్లి డిసిపి రామ్ రెడ్డి, ఏసిపి మదత రమేష్, సీఐ నక్క ప్రసాద్, ఎస్సై కొట్టే ప్రసాద్ తదితరులు సాంబయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మృతి పట్ల ఆ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

ధర్మపురి బస్‌స్టేషన్ ఆధునీకరణకు చర్యలు

రాష్ట్ర మంత్రి లక్ష్మ ణ్ కుమార్

ధర్మపురి, ప్రభాతవార్త:

ధర్మపురి పట్ట బస్‌స్టేషన్‌ను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ అన్నారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు బస్‌స్టేషన్‌ను మరింత అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఆధునీకరణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ నెల 25న రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా జరగనున్న పనుల శంకుస్థాపన కార్యక్రమ ఏర్పాట్లను గురువారం ఆర్టీసీ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల వివరాలు, కార్యక్రమ నిర్వహణపై అధికారులతో



చర్చించి, ఏర్పాట్లను సమన్వయంతో పూర్తి చేయాలని ఆదేశించారు. మంత్రి వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనబట్ల దినేష్, మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి, మున్సిపల్ కౌన్సిలర్లు అయ్యోరి వేణుగోపాల్,సంగి ఆనంద్, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అమ్మ భవాని సేవా సమితి లక్కీ డ్రా

తొలి బహుమతిగా ఎలక్ట్రిక్ స్కూటీ గెలుచుకున్న నల్లగొండ వాసి శ్రీనివాస్

గొల్లపల్లి, ప్రభాతవార్త:

గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామంలో దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మ భవాని సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన లక్కీ డ్రా గురువారం భక్తుల సంస్కం లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాఘవపట్నం, గంగాదేవిపల్లి గ్రామాలకు చెందిన ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. లక్కీ డ్రాలో మొత్తం 21 బహుమతులను విజేతలు గెలుచుకున్నారు.లక్కీ డ్రాలో నల్లగొండకు చెందిన లెక్కల శ్రీనివాస్ తొలి బహుమతిగా ఎలక్ట్రిక్ స్కూటీని గెలుచుకున్నారు. రెండో బహుమతిగా 32 అంగుళాల ఎల్ఈడీ టీవీని రీషా గెలుచుకున్నారు. మిగిలిన విజేతలకు టీవీలు, సౌండ్ బాక్స్, వాటర్ ప్యూరిఫైయర్, సైకిల్ తదితర బహుమతులను అందజేశారు. తొలి బహుమతి గెలుచుకున్న శ్రీనివాస్ దుర్గామాత ఉత్సవాల నిర్వహణ కోసం అమ్మవారికి రూ.10 వేల



విరాళాన్ని అందజేసి తన భక్తిని చాటుకున్నారు.బహుమతులను సర్పంచులు, దాతలు విజేతలకు అందజేశారు. ఉత్సవాల నిర్వహణకు సహకరించిన దాతలను గ్రామస్థులు అభినందించగా, అమ్మ భవాని సేవా సమితి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు రవి, శ్రీకాంత్, సర్పంచులు కాసారపు భవాని అరవింద్ గౌడ్, కొలకాని జలేందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎల్ నినో ప్రభావాన్ని జయించాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త

ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వచ్చే ఎనిమిది నెలల నీటి అవసరాలకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం జగిత్యాల జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ మాట్లాడుతూ, దైవ కృపతో జగిత్యాల జిల్లాలో తక్కువ నష్టాలతో 2026 ఖరీఫ్ సీజన్‌ను పూర్తి చేసుకునే పరిస్థితి ఉందని, ఇతర జిల్లాలతో పోలిస్తే మన జిల్లాలో వర్షపాతం లోటు కూడా తక్కువగా ఉందని మంత్రి పేర్కొన్నారు. అయితే రానున్న ఎనిమిది నెలల్లో వర్షం పడకపోవచ్చనే పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, ప్రస్తుతం శ్రీరాంసాగర్ ప్రాజెక్టు (ఎస్ఆర్ఎస్పీ), చెరువులు, ఇతర నీటి వనరుల్లో అందుబాటులో ఉన్న నీటిని ప్రధానంగా తాగునీటి అవసరాల కోసం కాపాడుకోవాలని స్పష్టం చేశారు.దక్షిణ తెలంగాణలోని నల్గొండ, ఖమ్మం, మహబూబ్‌నగర్ వంటి జిల్లాల్లో పరిస్థితులు మరింత సమస్యాత్మకంగా ఉన్నాయని, జగిత్యాల జిల్లాలోనూ నీటి వినియోగంపై ఇప్పటి నుంచే అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రస్తుత ఖరీఫ్ పంటలను సాధ్యమైనంత వరకు కాపాడేందుకు మండల స్థాయి అధికారులు, వ్యవసాయ అధికారులు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశించారు. అవసరమైతే పొరుగు రైతుల బోర్ల నుంచి నీటిని అందించే అవకాశాలను పరిశీలించి, రైతుల మధ్య సమన్వయం కల్పించాలని తెలిపారు. రైతుల్లో ప్రభుత్వంపై నమ్మకం పెరిగేలా అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని, రైతులు ఎదుర్కొనే సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపాలని అన్నారు.యాసంగి పంటల ప్రణాళికను ప్రస్తుత నీటి లభ్యతకు అనుగుణంగా పూర్తిగా సమీక్షించాలని మంత్రి ఆదేశించారు. ఎస్ఆర్ఎస్పీ నుంచి యాసంగి పంటలకు నీరు విడుదల చేసే అవకాశం లేదని స్పష్టం చేస్తూ, బోరు నీరు అందుబాటులో ఉన్నా వరి సాగుకు వెళ్లవద్దని రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. నీటి కొరత ఏర్పడితే పంటలను చివరి వరకు కాపాడటం కష్టమవుతుందని, అందువల్ల తక్కువ నీటితో, తక్కువ కాలంలో చేతికొచ్చే ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకునేలా రైతులను ప్రోత్సహించాలని సూచించారు. సుమారు 3,107 ఎకరాల్లో నీటి ఒత్తిడి, 40 ఎకరాల్లో పంట వాడిపోవడం, 97 ఎకరాల్లో పంట పూర్తిగా ఎండిపోవడం నమోదైందని వివరించారు. నీటి ఒత్తిడికి గురైన విస్తీర్ణం మొత్తం సాగు విస్తీర్ణంలో 0.8 శాతంగా ఉందన్నారు. సేద్యం పై ప్రత్యేక దృష్టి..జిల్లాలో 37,517 ఎకరాల్లో పండ్ల తోటలు ఉండగా, అదనంగా 86 ఎకరాల్లో పూల సాగు ఉందని కలెక్టర్ వివరించారు. పసుపు 10,200 ఎకరాల్లో సాగవుతుండగా, కోతలు 2027 ఫిబ్రవరి-మార్చి నాటికి పూర్తయ్యే అవకాశం ఉందన్నారు. ఆయిల్‌పామ్ సాగులో 2,229 మంది రైతులు 5,448 ఎకరాల్లో సాగు చేస్తున్నారని తెలిపారు. మల్లాపూర్‌లో 588.75 ఎకరాలు, మేడిపల్లిలో 537.10 ఎకరాలు, రాయికల్‌లో 512.65 ఎకరాలు, జగిత్యాల రూరల్‌లో 453.35 ఎకరాలు, గొల్లపల్లిలో 399.93 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగవుతోందన్నారు.జిల్లాలో కూరగాయల సాగు 632 ఎకరాల్లో ఉందని, అందులో టమాటా, బెండ, వంకాయ వంటి కూరగాయలు 431 ఎకరాల్లో సాగవుతున్నాయని తెలిపారు. తెలంగాణ సూక్ష్మ సేద్య పథకం కింద డ్రిప్ ఇరిగేషన్‌కు రూ.626.73 లక్షల లక్ష్యంతో 2,657 ఎకరాలను నిర్దేశించగా, రూ.367.13 లక్షల విలువైన పనులు 840.8 ఎకరాల్లో పూర్తయ్యాయని, ఆర్థిక లక్ష్యంలో 58.6 శాతం సాధించినట్లు వివరించారు. స్ప్రింక్లర్లకు రూ.14.37 లక్షల లక్ష్యంతో 80 యూనిట్లు నిర్దేశించగా, రూ.3.26 లక్షల విలువైన 16 యూనిట్లు మాత్రమే పూర్తయ్యాయని, ఇది 22.7 శాతంగా ఉందన్నారు.2026-27 యాసంగిలో కూరగాయల సాగును గత ఏడాది 263 ఎకరాల నుంచి 563 ఎకరాలకు, ఆయిల్‌పామ్ సాగును 152 ఎకరాల నుంచి 1,019 ఎకరాలకు పెంచాలని ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. మొత్తం ఉద్యాన పంటల సాగు విస్తీర్ణాన్ని సుమారు 4.2 రెట్లు పెంచే లక్ష్యంతో పనిచేయాలని, నీటిని ఆదా చేసే డ్రిప్, స్ప్రింక్లర్ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.పశువులకు మేత, నీటి సదుపాయాలుజిల్లాలో 2.49 లక్షల పశు యూనిట్లు ఉన్నాయని, 180 రోజుల అవసరాలకు 2.242 లక్షల మెట్రిక్ టన్నుల పశుగ్రాసం నీటి నిల్వలు.. తాగునీటి సరఫరా పై అప్రమత్తశ్రీరాంసాగర్ ప్రాజెక్టు పూర్తి నిల్వ సామర్థం 80.5 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 36.269 టీఎంసీల నీరు అందుబాటులో ఉందని, ఇది 45.05 శాతమని కలెక్టర్ వివరించారు. అక్టోబర్ 10 నుంచి 20 వరకు వరి పంటలకు నీరు విడుదల చేసినట్లు తెలిపారు. వేసవి తాగునీటి అవసరాల కోసం సుమారు 36 టీఎంసీల నీటిని నిల్వ ఉంచేలా ప్రణాళిక సిద్ధం చేయాలని పేర్కొన్నారు.తాగునీటి నిల్వల వివరాల ప్రకారం ఎస్ఆర్ఎస్పీలో 36.269 టీఎంసీల నీరు, 328.11 మీటర్ల నీటి మట్టం ఉండగా, తాగునీటి అవసరాలకు 921 రోజుల వరకు సరిపడే నిల్వలు ఉన్నట్లు అంచనా వేశారు. నందిమేడారంలో 0.271 టీఎంసీలు 342 రోజులకు, బొల్లిచెరువులో 0.274 టీఎంసీలు 978 రోజులకు, మిడ్ మానేరు ప్రాజెక్టులో 23.439 టీఎంసీలు 580 రోజులకు చేసినట్లు తెలిపారు.29,870 డెంగ్యూ నిర్ధారణ కిట్లు, 46,310 మలేరియా నిర్ధారణ కిట్లు అందుబాటులో ఉన్నాయని వివరించారు. నీటి వనరుల్లో క్లోరినేషన్ చేయడం, సురక్షిత తాగునీరు అందించడం, అవసరమైన చోట తాగునీటి కేంద్రాలు ఏర్పాటు చేయడం, సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా అధికారులు యాసంగి సాగు ప్రణాళికను రూపొందించాలని అన్నారు. చెరువులు ఎండిపోతున్నాయని, భూగర్భ జలాలు తగ్గుతున్నాయని, ఎస్ఆర్ఎస్పీ నుంచి నీటి విడుదల ఉందదని పేర్కొంటూ, ఈ పరిస్థితుల్లో వరి సాగును ప్రోత్సహించకూడదని స్పష్టం చేశారు. యాసంగిలో కనీసం 10 ఎకరాల్లో కూడా వరి సాగును ప్రోత్సహించకుండా ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలని తెలిపారు.సమావేశంలో జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ ఎస్.వాణి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నారాయణ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, (ఎంఆర్ఓలు), వ్యవసాయ అధికారులు (ఏఓలు), ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు

ధర్మపురి వార్త



క్రీడల ద్వారా యువతలో స్ఫూర్తి పెరుగుతుంది

ధర్మపురి, ప్రభాతవార్త:

క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణతో పాటు స్ఫూర్తి పెరుగుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ నాగలక్ష్మి అన్నారు. ధర్మపురిలో గత 12 రోజులుగా నిర్వహించిన డీపీఎల్ క్రికెట్ టోర్నీ గురువారం ముగిసింది. పది జట్లు పాల్గొన్న ఈ పోటీల్లో గొల్ల మల్లేష్ జట్టు విజేతగా, విక్కీ జట్టు రన్నరప్‌గా నిలిచాయి. బుక్క వినోద్‌కు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్, విక్కీకి మ్యాన్ ఆఫ్ ద సిరీస్ అవార్డులు లభించాయి. విజేత జట్లకు కప్పులతో పాటు నగదు బహుమతులు అందజేశారు. టోర్నీ నిర్వాహకులు గొల్ల మల్లేష్, భోగ మహేష్ ఆధ్వర్యంలో జరిగిన ఇట్టి కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ జక్కు రవీందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల రాజేష్, గుడ్ల రవీందర్, వీరవేణి కొమురయ్య,గాజు సాగర్,స్వర్ణకారుల సంఘం నాయకులు ఉప్పుల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడిగా గుడ్ల రవీందర్

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి పద్మశాలి పట్టణ సేవా సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోగా అధ్యక్షుడిగా గుడ్ల రవీందర్ ఎన్నికయ్యారు.అలాగే కార్యదర్శిగా భోగ మల్లేష్, కోశాధికారిగా బైరి మల్లేష్, ఉపాధ్యక్షుడిగా మెరుగు రమేష్, సంయుక్త కార్యదర్శిగా వేముల రాజన్న ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.సంఘ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని రవీందర్ పేర్కొన్నారు.

పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

గార్ల,అక్టోబర్22,ప్రభాతవార్త:



త్వరలో జరుగనున్న శాసనమండలి ఎన్నికలలో భాగంగా పట్టభద్రులు ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని పెద్దకిష్టాపురం సర్పంచ్ గంగావత్ రాంసింగ్ నాయక్ కోరారు. గురువారం మండల పరిధి పెద్ద కిష్టాపురం గ్రామపంచాయతీలో సర్పంచ్ గంగావత్ రాంసింగ్ ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓట్ల నమోదు ప్రక్రియను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పెద్ద కిష్టాపురం గ్రామ పంచాయతీ పరిధిలో డిగ్రీ పూర్తి చేసి అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని వారు యువతకి పిలుపునిచ్చారు. 2023నవంబర్1 నాటికి డిగ్రీ లేదా దానికి సమానమైన ఏదేని డిప్లొమా పూర్తిచేసి ఉండాలని, నవంబర్6 లోపు ఎన్నికల నమోదు ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పట్టభద్రులు, గ్రామ పెద్దలు, తదితరులున్నారు

అణగారిన వర్గాల ఆశాజ్యోతి పండుగ సాయన్న : కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: నిజాం పాలనలో దోపిడీకి గురైన పేద ప్రజలకు అండగా నిలిచి, అణగారిన వర్గాల కోసం పోరాడిన పండుగ సాయన్న చరిత్ర స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పేర్కొన్నారు. గురువారం పండుగ సాయన్న జయంతి సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, నిజాం పాలన సమయంలో దొరలు, దేశ్‌ముఖ్‌లు, అధికారులు, సంపన్నులు సాగించిన దోపిడీకి వ్యతిరేకంగా పండుగ సాయన్న ధైర్యంగా పోరాడారని తెలిపారు. సంపన్నుల ఆస్తులను పేదలకు పంచుతూ నిరుపేదల సంక్షేమానికి కృషి చేసిన ఆయన తెలంగాణ రాబిన్‌హుడ్‌గా గుర్తింపు పొందారని చెప్పారు. అప్పటి అధికార వ్యవస్థలోని అన్యాయాలను ప్రశ్నించడంతో పాటు అధికారులను ఎదిరించి, తనదైన పాలనా విధానాన్ని ఏర్పాటు చేసుకున్నారని వివరించారు. సమాజంలోని అణగారిన వర్గాలకు న్యాయం అందించాలనే లక్ష్యంతో బహుజన రాజ్య స్థాపనకు ప్రయత్నించారని పేర్కొన్నారు. దేశ్‌ముఖ్‌లు, కరణాలు, పటేళ్లు, భూస్వాముల ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడిన పండుగ సాయన్న, వారి కుట్రల ఫలితంగా నిజాం ప్రభుత్వ కాలంలో హత్యకు గురయ్యారని గుర్తుచేశారు. ప్రజల హక్కుల కోసం ఆయన



సాగించిన పోరాటం, ప్రదర్శించిన ధైర్యం తెలంగాణ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాయని అన్నారు. పండుగ సాయన్న వీరోచిత గాథను దర్శనం మొగులయ్య వంటి జానపద కళాకారులు 12 మెట్ల కిన్నెరపై ఆలపిస్తూ నేటికీ ప్రజలకు తెలియజేస్తున్నారని తెలిపారు. సమాజ మార్పు కోసం పోరాడిన మహనీయుల జీవిత విశేషాలను భావితరాలకు అందించడం అవసరమని కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. ఈ జయంతి కార్యక్రమంలో డీఎస్పీ డీఓ రవీందర్, జిల్లా సహకార అధికారి మాల, కలెక్టరేట్ ఏఓ బండి ప్రకాష్‌తో పాటు జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రి పై ప్రజల్లో నమ్మకం పెంచాలి...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
రోగులతో మర్యాదగా వ్యవహరించాలి
వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలి
సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

సుల్తానాబాద్,ప్రభాతవార్త: ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ ప్రజల్లో నమ్మకం పెంపొందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష వైద్యులు, సిబ్బందికి సూచించారు. గురువారం సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఔట్ పేషెంట్ (ఓపీ) సేవలు, మందుల నిల్వలు, వైద్య పరీక్షల నిర్వహణ, పారిశుద్ధ్య పరిస్థితులను సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యులు, వైద్య సిబ్బంది విధులకు నిర్ణీత సమయానికి హాజరై బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే రోగులు ఎక్కువసేపు వేచి ఉండకుండా ఓపీ సేవలను మెరుగుపరచాలని, అవసరమైన వైద్య పరీక్షలు సకాలంలో నిర్వహించి తగిన చికిత్స అందించాలని సూచించారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

మందుల కొరత లేకుండా చూడాలి.....

ఆసుపత్రిలో రోగులకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సూచించారు. మందుల నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, కొరత ఏర్పడకముందే అవసరమైన మందులను సమకూర్చుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా వైద్య పరీక్షలకు అవసరమైన కిట్లను సరిపడా అందుబాటులో ఉంచుకోవాలని, రోగులకు అవసరమైన పరీక్షలు నిర్వహించడంలో జాప్యం జరగకుండా చూడాలన్నారు.



పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి...

ఆసుపత్రి ఆవరణ, వార్డులు, వైద్య పరీక్షల గదులు, రోగులు వేచి ఉండే ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ సూచించారు. వైద్య వ్యర్థాలను నిబంధనల ప్రకారం తొలగించాలని, తాగునీరు, పారిశుద్ధం, ఇతర మౌలిక సదుపాయాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.

రోగులతో మర్యాదగా వ్యవహరించాలి....

ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి బంధువులతో వైద్యులు, సిబ్బంది మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రోగుల సమస్యలను ఓపికగా విని, వారికి అందించే వైద్య సేవల గురించి స్పష్టమైన సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం పెరిగేలా వైద్య సేవల నాణ్యతను మెరుగుపరచాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించ కుండా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా వైద్యాధికారులు పనిచేయాలని, ఆసుపత్రిలోని సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సూచిం చారు. ఈ తనిఖీలో సంబంధిత వైద్యులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

యువతీ యువకులకు ఉచిత నైపుణ్య శిక్షణ

జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల జిల్లాలోని నిరుద్యోగ గిరిజన యువతీ యువకులకు ఉచిత నైపుణ్య శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ తెలిపారు.తెలంగాణ ప్రభుత్వ ట్రైబల్ వెల్ఫేర్ డైరెక్టర్ ఆదేశాల మేరకు, హైదరాబాద్‌లోని ఐటీడీఏ ట్రైకార్ అధ్వర్యంలో 2026 సంవత్సరానికి గాను ఈ ఉచిత ఉపాధి ఆధారిత నైపుణ్య శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. జగిత్యాల జిల్లాలోని మైదాన ప్రాంతాల్లో నివసిస్తున్న 18 నుండి 35 సంవత్సరాల వయస్సు కలిగిన ఎస్టీ యువతీ యువకులు ఈ శిక్షణకు అర్హులని పేర్కొన్నారు.ఎంపికైన అభ్యర్థులకు పూర్తిగా ఉచితంగా శిక్షణతో పాటు కోర్సు మెటీరియల్స్ అందిస్తారని,కోర్సు పూర్తి చేసుకున్న వారికి ప్రముఖ జాతీయ శిక్షణా సంస్థల ద్వారా పరిశ్రమల అవసరాలకు తగిన నైపుణ్యాలు పెంపొందించి ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పిస్తారని తెలిపారు.ఈ శిక్షణా కార్యక్రమాల్లో అప్పరెల్ అండ్ హోం ఫర్నిషింగ్, అగ్రికల్చర్,బ్యూటీ అండ్ వెల్‌నెస్,టూరిజం అండ్ హాస్పిటాలిటీ,అగ్రికల్చర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నిస్మి వంటి ప్రముఖ రంగాలు భాగస్వామ్యం వహిస్తున్నాయి.ఆసక్తి గల అభ్యర్థులు మీసేవ ద్వారా పొందిన ఎస్టీ కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రాలు,విద్యా అర్హతల పత్రాలు,ఆధార్ కార్డు,3



పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలను ఒరిజినల్స్‌తో పాటు రెండు సెట్ల జిరాక్స్ ప్రతులతో జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలో హాజరుకావాలని సూచించారు.ఇతర వివరాల కోసం పని దినాలలో జిల్లా గిరిజన అభివృద్ధి కార్యాలయంలో సంప్రదించవచ్చని ప్రకటనలో తెలిపారు.



పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు

వేంకటేశ్వర స్వామి ఆలయంలో సీపీ గౌష్ ఆలం ప్రత్యేక పూజలు
అమరవీరుల కుటుంబాలు, పోలీసు శాఖ సంక్షేమం కోసం ప్రత్యేక అర్చనలు ... హాజరైన ఏసీపీలు, పోలీస్ అధికారులు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త : పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా స్థానిక శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.సమాజ రక్షణ కోసం, శాంతిభద్రతల పరిరక్షణలో విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలు, సుఖశాంతులతో వర్ధిల్లాలని స్వామివారిని వేడుకున్నారు. అలాగే పోలీస్ శాఖ అధికారులు, సిబ్బంది క్షేమం, ప్రజా సంక్షేమం కోరుతూ ఆలయ అర్చకుల వేదమం త్రోచ్చారణల నడుమ విశేష పూజలు, అర్చనలు జరిపించారు.ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ సమాజ శాంతి కోసం అమరులైన పోలీసుల త్యాగాలు చిరస్మరణీయమని, వారి కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లవేళలా అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్ మంలో సీపీతో పాటు ఏసీపీలు యాదగిరిస్వామి, వెంకటస్వామి, విజయ కుమార్, టౌన్, ట్రాఫిక్ సీఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



ఘనంగా పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలు

జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహణ.. పెద్ద ఎత్తున పాల్గొన్న ముదిరాజ్ సంఘాల నాయకులు

కరీంనగర్ రూరల్, అక్టోబర్ 22 (ప్రభాతవార్త): పేదల పక్షాన పోరాడిన యోధుడు, ధైర్యసాహసాలకు ప్రతీకగా నిలిచిన స్వర్గీయ పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలను గురువారం ప్రభుత్వ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 14 ముదిరాజ్ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, జేఏసీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జయంతి వేడుకలను విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో 14 సంఘాల నగర జేఏసీ అధ్యక్షుడు చిక్కుడు రాజయ్య, ప్రధాన కార్యదర్శి నిమ్మల కిషన్, మన తెలంగాణ మత్స్యకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మంద నగేష్ ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గంగాధర కనకయ్య ముదిరాజ్, గౌరవ సభ్యుడు ముల జైపాల్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ కరీంనగర్ జిల్లా నాయకులు పండుగ నాగరాజు, కోలకని నరసయ్య, శంకర్, టెల భూమ య్య, బండారి నరేందర్, పల్లె రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఉపాధ్యక్షుడు గుడ్డేలుగుల పోచన్న, సభ్యులు గరెగా రాజయ్య, కొత్తూరు రాజయ్య, రాగుల లక్ష్మణ్, నెల్లి నరేష్, పిట్టల శ్రీనివాస్, జడగల తిరుపతి, జెట్టి ప్రభాకర్, మహేష్‌తో పాటు పలువురు ముదిరాజ్ సంఘాల నాయకులు, బంధువులు, సోదరులు పాల్గొని పండుగ సాయన్నకు ఘనంగా నివాళులర్పించారు.

